# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




ఆదాయపు పన్ను శాఖలో ఇంటి దొంగలు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 30 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 57/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## ప్రజా ప్రయోజనాలే ముఖ్యం..
# ఖర్చుకు వెనకాడొద్దు

- హైదరాబాద్ నగరంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు నిర్మించాలి
- హెచ్‌ఎండీఏ పరిధిలోని 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ఆయన పలు సూచనలు
- వివిధ ప్రాంతాల అనుసంధానం, ఆటంకాలు లేని రాకపోకలకు వీలుగా రహదారులు నిర్మించాలి
- ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి..అదనపు భూసేకరణకు విషయంలో ఖర్చుకు వెనకాడవద్దు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై సీఎం సమీక్ష నిర్వహించారు. హెచ్‌ఎండీఏ పరిధిలోని 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల అనుసంధానం, ఆటంకాలు లేని రాకపోకలకు వీలుగా రహదారులు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అదనపు భూసేకరణకు విషయంలో ఖర్చుకు వెనకాడవద్దని అన్నారు. ఈ సమీక్షలో సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రాజు, సీఎస్ శాంతి కుమారి, సీఎం కార్యాలయ ఉన్నతాధికారులు వి.శేషాద్రి, చంద్రశేఖర్ రెడ్డి, అజిత్ రెడ్డి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# భూవిలయం..!!

## మయన్మార్ భూకంప మృతులు..
## భారతీయులెవరూ లేరు : కేంద్రం

భూకంప విలయంతో మయన్మార్‌లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం

## మయన్మార్‌లో 1600 దాటిన మరణాలు

- మరో 2400 మంది గాయపడినట్లు తెలిపింది
- భారీ సంఖ్యలో నివాస సముదాయాలు కూలిపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా..
- భూకంపంతో కుదేలైన మయన్మార్‌కు సాయం చేసేందుకు భారత్ సహా అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి
- రోడ్లు, వంతెనలు దెబ్బతినడం సహాయక సిబ్బంది ఆయా ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బందికరంగా మారుతోంది
- మరోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ శిథిలాల కింద మృతదేహాలు లభ్యమవుతూనే ఉన్నాయి
- గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిస్తున్నప్పటికీ సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో బాధితులు తీవ్ర అవస్థలు

మయన్మార్‌లో సంభవించిన భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 1644 మంది మృతి చెందినట్లు స్థానిక సైనిక ప్రభుత్వం ప్రకటించింది. మరో 2400 మంది గాయపడినట్లు తెలిపింది. భారీ సంఖ్యలో నివాస సముదాయాలు కూలిపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. భూకంపంతో కుదేలైన మయన్మార్‌కు సాయం చేసేందుకు భారత్ సహా అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అయితే, రోడ్లు, వంతెనలు దెబ్బతినడం సహాయక సిబ్బంది ఆయా ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బందికరంగా మారుతోంది. మరోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ శిథిలాల కింద మృతదేహాలు లభ్యమవుతూనే ఉన్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిస్తున్నప్పటికీ సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.





- ఇప్పటికే మృతుల సంఖ్య 1644 మంది దాటినట్లు మయన్మార్ ప్రభుత్వం వెల్లడి
- గాయపడిన వారి సంఖ్య 2వేలకు పైగా ఉన్నట్లు పేర్కొంది
- ఇప్పటివరకైతే మరణించిన వారిలో భారతీయులు ఎవరూ లేరని భారత విదేశాంగశాఖ వెల్లడి
- మయన్మార్‌లో ప్రకృతి విపత్తు చోటుచేసుకున్న వెంటనే ప్రధాని మోదీ స్పందించారు
- ఆపదలో ఉన్న మయన్మార్ ప్రజలకు, ప్రభుత్వానికి అన్నివిధాలా తోడ్పాటుకు భారత్ సిద్ధం
- బాధిత కుటుంబాలకు భారత్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు
- 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని భారత వాయుసేన విమానాల్లో పంపిస్తున్నాం
- సహాయక సామగ్రి చేరవేతకు భారత నౌకాదళాన్ని రంగంలోకి దించాం
- నాలుగు నౌకలను సిద్ధం చేయగా.. ఐఎన్ఎస్ సావిత్రి, ఐఎన్ఎస్ సాత్పురలు ఇప్పటికే బయల్దేరాయి
- క్షేత్రస్థాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించనుంది
- భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడి

..2వ పేజీలో

భూకంప విలయంతో మయన్మార్‌లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఇప్పటికే మృతుల సంఖ్య 1644 మంది దాటినట్లు మయన్మార్ ప్రభుత్వం వెల్లడించింది. గాయపడిన వారి సంఖ్య 2వేలకు పైగా ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఇప్పటివరకైతే మరణించిన




వారిలో భారతీయులు ఎవరూ లేరని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. భూకంప బాధిత దేశానికి మానవతా సాయంలో భాగంగా అత్యవసర సామగ్రి, సహాయక సిబ్బందిని పంపిస్తున్నట్లు తెలిపింది. "మయన్మార్‌లో ప్రకృతి విపత్తు చోటుచేసుకున్న వెంటనే ప్రధాని



## తెదేపా ఆవిర్భావ దినోత్సవం.. ఎన్టీఆర్ విగ్రహానికి.. చంద్రబాబు, లోకేశ్ నివాళి

**మంగళగిరి :** ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వేడుకలకు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు, నారా లోకేశ్, పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాళి అర్పించారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అంతా కష్టపడాలన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో చంద్రబాబు, లోకేశ్ వెంట ఉండాలని చెప్పారు. తన ప్రాణం ఉన్నంత వరకు చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తానన్నారు.



## తెలుగువారు ఉన్నంత వరకు...
# తెదేపా ఉంటుంది

ఒక మహనీయుడి విజన్ తెలుగు దేశం పార్టీ..ఆదర్శం కోసం పుట్టిన పార్టీ తమది

**అమరావతి:** ఒక మహనీయుడి విజన్ తెలుగు దేశం పార్టీ అని ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఆదర్శం కోసం పుట్టిన పార్టీ తమదని పేర్కొన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు మాట్లాడారు. "పార్టీ పెట్టి 9 నెలల్లో అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ తెదేపా. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్. పార్టీకి మనమంతా వారసులం మాత్రమే.. పెత్తందారులం కాదు. నేను కూడా పార్టీకి అధ్యక్షుణ్ని..

..2వ పేజీలో

- ఘనంగా తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు
- పార్టీ పెట్టి 9 నెలల్లో అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ తెదేపా
- పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్
- పార్టీకి మనమంతా వారసులం మాత్రమే.. పెత్తందారులం కాదు..
- నేను కూడా పార్టీకి అధ్యక్షుణ్ని.. టీమ్ లీడర్‌ను మాత్రమే..
- ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలి.
- తెలుగువారు ఉన్నంత వరకు పార్టీ ఉంటుంది
- పార్టీని లేకుండా చేయాలని చాలా మంది ప్రయత్నించారు
- అలాంటి వారు కాలగర్భంలో కలిసిపోయారు
- ముహూర్త బలం చాలా గొప్పది. పార్టీ సంకల్ప బలం చాల గొప్పది
- పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం..
- పార్టీలో సంస్కరణలపై నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- యువతకు రెక్కలు వచ్చి రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ పిలుపు
- పని చేసే వారికి మాత్రమే ప్రమోషన్లు ఉంటాయని వెల్లడి : చంద్రబాబు
- రెడ్ బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు వస్తోంది
- ఇగోలు, అధికార గర్వం పక్కన పెట్టి అంతా కలిసికట్టుగా పనిచేద్దాం : లోకేశ్



సూర్య



# తెలుగువారు ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది

**(మొదటిపేజి తరువాయి)** టీమ్ లీడర్‌ను మాత్రమే. ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలి. తెలుగువారు ఉన్నంత వరకు



పార్టీ ఉంటుంది. పార్టీని లేకుండా చేయాలని చాలా మంది ప్రయత్నించారు. అలాంటి వారు కాలగర్భంలో కలిసిపోయారు. తెదేపాను ఏమీ చేయలేకపోయారు. ముహూర్త బలం చాలా గొప్పది. పార్టీ సంకల్ప బలం కూడా చాల గొప్పది. చరిత్రలో తెదేపా నాటి స్వర్ణ యుగం అని చెప్పుకొనే రోజులు శాశ్వతంగా వస్తాయి. 43 ఏళ్ల ఎన్నో సంక్షోభాలు వచ్చాయి.. అవకాశంగా తీసుకుని విజయాలు సాధిస్తున్నాం. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నా" అని చంద్రబాబు అన్నారు. పార్టీలో సంస్కరణలపై తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో సంస్కరణలు తనతోనే మొదలు కావాలని ఆయన అన్నారు. మూడు సార్లు ఒకే పదవిలో ఉన్న వారు ఆ తర్వాతి స్థాయికి వెళ్లాలి లేదా బ్రేక్ తీసుకోవాలన్నారు. నాలుగు సార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన నుంచే ఈ సంస్కరణ ప్రారంభించాలని ప్రతిపాదిస్తున్నా నన్నారు. గ్రామస్థాయి నాయకులు రాష్ట్ర నేతలుగా ఎదిగి పొలిట్ బ్యూరోలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. యువతకు రెక్కలు వచ్చి రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. సీనియర్లు, జూనియర్లకు సమ ప్రాధాన్యం ఇస్తామన్న ఆయన.. పని చేసే వారికి మాత్రమే ప్రమోషన్లు ఉంటాయని వెల్లడించారు. పార్టీలో యువరక్తం నింపేందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. తాను ఎక్కడ మాట్లాడుతున్నా రెడ్ బుక్ ప్రస్తావన వస్తోందన్న ఆయన.. రెడ్ బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు వస్తోంది, ఇంకొందరు బాత్రూమ్‌ల్లో జారిపడతున్నారని విమర్శించారు. ఇగోలు, అధికార గర్వం పక్కన పెట్టి అంతా కలసికట్టుగా పనిచేద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు.

## ఉగాది రోజున స్పెషల్ స్నాక్..

**రోహిత్ శర్మ ఫేవరెట్ కోతిమ్బిర్ వడి రెసిపీ..!**

**ఉగాది అంటే తెలుగు ప్రజలకు కొత్త సంవత్సరపు ఆరంభం. ఈ పండుగను ఆనందంగా జరుపుకుంటారు. ఉగాది రోజున నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆరోగ్యకరమైన వంటకాలు, పచ్చళ్లు, స్నాక్స్ తయారు చేస్తారు. ఈ రోజు బ్రహ్మ ప్రపంచాన్ని సృష్టించడం ప్రారంభించిన రోజు అని నమ్ముతారు. తెలుగువారు, కర్ణాటక ప్రజలు ఉగాది పండుగను ప్రత్యేకంగా జరుపుకుంటారు.**

ఉగాది పండుగలో సంప్రదాయ పచ్చడి, తీపి వంటకాలు, రుచికరమైన స్నాక్స్ చేయడం ఒక పెద్ద సంప్రదాయమే. ఈ రోజున మనం తయారు చేసే వంటకాలు ఆరోగ్యానికి మేలు చేయాలి. ఈ ఉగాది పండుగ రోజున మీరు కోతిమ్బిర్ వడి స్నాక్ కూడా మీ అతిథులకు వడ్డించవచ్చు. ఇది చాలా రుచికరమైనది, తయారీలో సులభమైనది. పైగా రోహిత్ శర్మ ఫేవరెట్ స్నాక్ కూడా.. ఇప్పుడు మనం కోతిమ్బిర్ వడి ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.

**కావాల్సిన పదార్థాలు....**

సన్నగా తరిగిన కొత్తిమీర ఆకులు – 2 కప్పులు
శనగపిండి – 1 కప్పు
అల్లం, వెల్లుల్లి పేస్ట్ – 1 టీస్పూన్
పచ్చిమిరపకాయ – 1 (సన్నగా తరిగినది)
పసుపు – 1/2 టీస్పూన్
కారం – 1/2 టీస్పూన్
జీలకర్ర పొడి – 1/2 టీస్పూన్
ధనియాల పొడి – 1/2 టీస్పూన్
నువ్వులు – 1 టీస్పూన్
నిమ్మరసం – 1 టీస్పూన్
ఉప్పు – రుచికి సరిపడా
నీరు – 1/2 కప్పు
ఆయిల్ – తగినంత



**తయారీ విధానం..** ఒక గిన్నె తీసుకోని దాంట్లో తాజా కొత్తిమీర ఆకులను, శనగపిండి వేసి బాగా కలపాలి. తరువాత అల్లం-వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిరప తరుగులు, పసుపు, కారం, జీలకర్ర, ధనియాల పొడి, నువ్వులు, ఉప్పు, నిమ్మరసం కూడా జోడించి అన్ని పదార్థాలు సమంగా కలిసేలా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మెత్తని పిండిలా మారేలా చేయడానికి కొద్దిగా నీరు వేసి మెత్తగా కలపాలి. తయారైన పిండిని చేతులతో చిన్న ఆకారంలో చేసి 15 నిమిషాల పాటు స్టీమ్ కుక్కర్ లో ఆవిరిపై ఉడకబెట్టాలి. ఉడికిన తర్వాత చల్లారనివ్వాలి, ఆపై వాటిని కొంచెం పెద్ద ముక్కలుగా కట్ చేసి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు మరో పాన్‌లో ఆయిల్ వేడి చేసి ఈ కట్ చేసిన ముక్కలను వేసి బంగారు రంగు వచ్చే వరకు క్రిస్పీగా వేయించాలి. అవి సరిగా వేగిన తర్వాత వాటిని కొత్తిమీర ఆకులతో అలంకరించి, వేడి వేడి చట్నీతో వడ్డించాలి. ఇంతే సింపుల్.. రోహిత్ శర్మ ఫేవరెట్ స్నాక్ కోతిమ్బిర్ వడి రెడీ అయ్యింది. ఉగాది పండుగలో ఆరోగ్యకరమైన, రుచికరమైన వంటకాలు వండడం ఒక పెద్ద ఆనందం. కోతిమ్బిర్ వడి వంటి స్నాక్స్ పండుగ ఆహారంలో ఒక మంచి స్నాక్‌గా నిలుస్తుంది. కొత్తిమీర ఆకులు, శనగ పిండితో తయారు చేసిన ఈ వడలు ఆరోగ్యానికి మంచి పోషక విలువలు అందిస్తాయి.

## హీటెక్కిన ఆంధ్రప్రదేశ్..


**150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**విజయవాడ:** వడగాలుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తారెత్తాయి. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీలకు చేరాయి. సాధారణం కంటే 4 డిగ్రీల వరకూ ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్టు ఐఎండీ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ప్రకాశం జిల్లా కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రత...ఎస్ కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు... కర్నూలు జిల్లా కొసిగి, శ్రీకాకుళం జిల్లా మిళియాపుట్టు, సత్యసాయి జిల్లా తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలో 41 డిగ్రీలు... అనంతపురం జిల్లా గుంతకల్లు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, తిరుపతి, నెల్లూరులో 40 డిగ్రీలు.. చిత్తూరు, కృష్ణా జిల్లా మచిలీపట్నం, పల్నాడు జిల్లా నరసరావుపేట, ఏలూరు తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు

## మార్చి 30న శ్రీ ఆదిశంకర మఠంలో ఉగాది పంచాంగ శ్రవణం

**స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ సందర్భంగా వేడుకలు నిర్వహిస్తోంది. ఉదయం 10.30 గంటలకు పంచాంగ శ్రావణం ఉంటుందని మహా సంస్థానం తెలిపింది. అలాగే ఉగాది పచ్చడి వితరణ ఉంటుందని పేర్కొంది. ఈ కార్యక్రమానికి అందరు హాజరు కావాలని కోరింది..**

శ్రీ ఆదిశంకరాచార్యులు అందించిన ఆధ్యాత్మిక జ్ఞానోదయం, సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి అంకితమైన పవిత్ర స్వర్గధామం శ్రీ ఆదిశంకర మఠం.



ఆదిశంకరాచార్యులు మానవాళికి అందించిన ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షిస్తూ వేద సంప్రదాయాన్ని ముందు తరాలకు వివిధ మార్గాల ద్వారా అందిస్తోంది ఆదిశంకర మఠం. తెలంగాణాలోని సికింద్రాబాద్‌లో కౌకూరు గ్రామం బొలారంలో ఉన్న కాలడి శ్రీ ఆదిశంకర మఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో మార్చి 30న స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ సందర్భంగా వేడుకలు నిర్వహిస్తోంది. ఉదయం 10.30 గంటలకు పంచాంగ శ్రావణం ఉంటుందని మహా సంస్థానం తెలిపింది. అలాగే ఉగాది పచ్చడి వితరణ ఉంటుందని పేర్కొంది. ఈ కార్యక్రమానికి అందరు హాజరు కావాలని కోరింది. ఇదిలా ఉండగా, శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య జయంతి సందర్భంగా శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య మహాసంస్థానం కీలక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. శ్రీ శంకర జయంతి వేడుకల్లో భాగంగా 23/03/2025 నుంచి 03/05/2025 మధ్య సభ్యులుగా చేరినవారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందని శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య మహాసంస్థానం పేర్కొంది జీవితాకాలం సభ్యత్వం రూ.5000లుగా నిర్ణయించగా, ఏడాది సభ్యత్వం రూ.1000 గా నిర్ణయించింది. ఈ సభ్యత్వం తీసుకుంటే.. భక్తులకు శాశ్వత పూజతో పాటు.. ప్రత్యేక పూజలు, ఉచిత సేవలు, ప్రత్యేక దర్శనాలు.. సేవాదళ్ కమిటీ సభ్యులుగా అవకాశం, టికెట్లపై ప్రత్యేక దర్శనం తోపాటు.. పలు రకాలను సేవలను అందించనున్నట్లు పేర్కొంది.

## వేసవిలో యాలకులు తింటున్నారా..?

**అయితే, ముందుగా ఈ విషయం తెలుసుకోండి..**

ఏ సీజన్ అయినా సరే, తీపి వంటకాలు, మసాల కూరలు, బిర్యానీల్లో యాలకులు తప్పనిసరిగా ఉండాల్సిందే. ఈ యాలకులు ఆహారానికి మంచి సువాసన, రుచిని అందిస్తాయి. అంతేకాదు..యాలకులతో ఆరోగ్య ప్రయోజనాలు కూడా అనేకం ఉన్నాయి. అయితే, వేసవిలో యాలకులు తినడం మంచిదేనా..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే..శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో యాలకులు కూడా చాలా మేలు చేస్తాయని అంటున్నారు.



వేసవికాలంలో యాలకులను తినడం వల్ల బాడీ కూల్ అవుతుంది. ఒంట్లో ఉన్న వేడి తగ్గి హెల్తీగా ఉండొచ్చు అంటున్నారు. బాడీ టెంపరేచర్ మైంటైన్ చేసుకోవచ్చు.డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండొచ్చు. యాలకులు మంచి డీటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా మాదిరి పని చేస్తాయి. ఒంట్లో ఉన్న విషపదార్థాలను బయటకు పంపిస్తాయి. దీంతో కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. యాలకులు తినడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి ఇబ్బందులు ఉండవు. హెల్తీగా ఉండొచ్చు. యాలకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు నోట్లోని చెడు బ్యాక్టీరియాను తొలగించి దుర్వాసన పోగొడతాయి. దంతాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాలకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ సమస్యల్ని నయం చేస్తాయి. స్కిన్ ఇరిటేషన్ వంటి ఇబ్బందులు ఉండవు. చర్మాన్ని కాంతివంతంగా మార్చుకోవచ్చు. యాలకుల్లో ఫైబర్ ఉంటుంది. ఇది పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. యాలకులు ఒత్తిడిని తగ్గిస్తాయి. యాలకులు నమిలితే ప్రశాంతంగా కూడా ఉండొచ్చు ఒత్తిడి పూర్తిగా తగ్గిపోతుంది.

## మయన్మార్ భూకంప మృతులు..

# భారతీయులెవరూ లేరు : కేంద్రం

**(మొదటిపేజి తరువాయి)** మోదీ స్పందించారు. ఆపదలో ఉన్నమ యన్మార్ ప్రజలకు, ప్రభుత్వానికి అన్ని విధాలా తోడ్పాటు అందించేందుకు భార త్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈరోజు కూడా సీనియర్ జనరల్ మిన్ ఆంగ్ హి లాయింగ్‌తో ప్రధాని మోదీ మాట్లాడారు. బాధిత కుటుంబాలకు భారత్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఉదయం 'ఆపరేషన్ బ్రహ్మ' ప్రారంభించాము. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని భారత వాయుసేన విమానాల్లో పంపిస్తున్నాం. సహాయక సామగ్రి చేరవేతకు భారత నౌకాదళాన్ని రంగంలోకి దించాం.



నాలుగు నౌకలను సిద్ధం చేయగా.. ఐఎన్ఎస్ సావిత్రి, ఐఎన్ఎస్ సాత్పురలు ఇప్పటికే బయల్దేరాయి. భూకంపంతో కుప్పకూలిన భవన శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి జాడ గుర్తించేందుకు నాలుగు రెస్క్యూ శునకాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటాయి. వీటికితోడు ఆగ్రా నుంచి 118 మందితో కూడిన బృందం మయన్మార్‌కు వెళ్లనుంది. క్షేత్రస్థాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించనుంది" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.

## వేసవిలోనే కిడ్నీలో రాళ్లు... ఎందుకు ఏర్పడతాయో తెలుసా..?

**ఏం తినాలి.. ఏం తినకూడదు..?**

**కిడ్నీలో రాళ్లు చాలా మందిని బాధించే సమస్యగా మారింది. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి లోపం, అధిక ఉప్పు, ప్రోటీన్ ఆహారం వంటి అనేక కారణాల వల్ల ఇవి ఏర్పడుతాయి. ముందుగా లక్షణాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను నివారించవచ్చు. ఇప్పుడు మనం కిడ్నీ రాళ్ల కారణాలు, లక్షణాలు, నివారణ చిట్కాల గురించి తెలుసుకుందాం.**

ఇప్పుడు చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో ఈ సమస్య మరింతగా కనిపిస్తుంది. అయితే కిడ్నీలో రాళ్లు ఎందుకు



ఏర్పడుతాయి..? దీనికి ప్రధాన కారణాలు ఏంటో తెలుసుకోవడం చాలా ముఖ్యం. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. కిడ్నీలో రాళ్లు ఏర్పడినప్పుడు కొన్ని ముఖ్యమైన లక్షణాలు కనిపిస్తాయి. మూత్రం వెళ్లేటప్పుడు తీవ్రమైన నొప్పి అనుభవించడంతో పాటు, మూత్రం ఎర్రటి లేదా ముదురు రంగులోకి మారే అవకాశం ఉంటుంది. అలాగే తరచుగా మూత్రానికి వెళ్లాలనిపించడం, కడుపు, వెన్నుపోటు లేదా ప్రక్క భాగంలో నొప్పి రావడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కొంతమందిలో నీరసం, వాంతులు, మలబద్ధకం వంటి లక్షణాలు కూడా కనిపించవచ్చు. ఈ లక్షణాలు గమనించిన వెంటనే వైద్యుని సంప్రదించడం చాలా అవసరం. ఇప్పుడు కిడ్నీలో రాళ్లు రావడానికి గల కారణాల గురించి తెలుసుకుందాం. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి ప్రధాన కారణాల్లో ఒకటి తక్కువ నీరు తాగడం. వేసవి కాలంలో ఒంటిలో ఎక్కువగా చెమట ద్వారా నీరు కోల్పోతాం. దాంతో మూత్రంలో మలినాల సాంద్రత పెరిగి, రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి రోజుకు కనీసం 3–4 లీటర్ల నీరు తాగాలి. బరువు ఎక్కువగా ఉన్నవారిలో కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువ. అధిక కొవ్వు నిల్వలు శరీరంలోని మెటబాలిజం మారుస్తాయి. దీని వల్ల మూత్రంలో అనేక రసాయన మార్పులు జరిగి రాళ్లు ఏర్పడే అవకాశాన్ని పెంచుతాయి. హైపర్ పారా థైరాయిడిజం, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు కూడా కిడ్నీలో రాళ్లకు దారి తీస్తాయి. అవి మూత్రంలో ఖనిజ లవణాల అసమతుల్యతను కలిగించడంతో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. ప్రోటీన్ అధికంగా తీసుకుంటే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరుగుతుంది. ఎక్కువ యూరిక్ యాసిడ్ మూత్రంలో పేరుకుపోతే కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. మాంసాహారం, పాల ఉత్పత్తులు, అధిక ప్రోటీన్ పౌడర్లను సమతుల్యంగా తీసుకోవడం మంచిది. ఆహారంలో ఉప్పు అధికంగా తీసుకుంటే శరీరంలో సోడియం స్థాయి పెరుగుతుంది. సోడియం అధికంగా ఉన్నప్పుడు, మూత్రంలో కాల్షియం సమతుల్యత తప్పిపోతుంది. దీని వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఉప్పు అధికంగా ఉండే ఆహారాలను తగ్గించడం మంచిది.

(NOTE: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## ఆదాయపు పన్ను శాఖలో ఇంటి దొంగలు..

**పన్ను చెల్లింపుదారులను బెదిరించి డబ్బు వసూళ్లు**

**ఐటీలో ఇంటి దొంగలు. ఆదాయపు పన్ను విభాగానికే ఐటీ ఉద్యోగులు షాకిచ్చిన బిగ్ బ్రేకింగ్ న్యూస్ ఇది. ఒక అధికారం చేతిలో ఉందని సామాన్యుల జేబుల్లో చేతులు దూర్చి లక్షలు కొల్లగొట్టారు! ఈఎపిసోడ్‌లో బెదిరింపులు, అవినీతి, డబ్బు వసూళ్లుఅన్నీ ఉన్నాయి! ఏం జరిగిందో పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం...**

హైదరాబాద్ ఆదాయపు పన్ను శాఖలో పనిచేస్తున్న ఐదుగురు అధికారులపై సీబీఐ కేసు నమోదైంది. వీళ్లతో పాటు ఓ చార్టెడ్ అకౌంట్ పేరూ సీబీఐ కేసుడైరీలోకి చేరింది. ఎక్కువ




మొత్తంలో ఐటీ రీఫండ్‌లు క్లెయిమ్ చేసిన వ్యక్తుల డేటాను దుర్వినియోగం చేసి, వారిని బెదిరించి డబ్బు వసూలు చేసినట్లు ఆరోపణల నేపథ్యంలో కేసు ఫైల్ అయింది. ఆరోపణలు ఎదుర్కొంటువారిలో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు సీనియర్ టాక్స్ అసిస్టెంట్లు ఉన్నారు. వీరంతా హైదరాబాద్ ఐటీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నవారే. 2023 జూన్ 23న ఆదాయపు పన్ను విభాగం ఒక ఎక్సెల్ జాబితాను పంపింది, ఇందులో ఎక్కువ రీఫండ్‌లు క్లెయిమ్ చేసిన వ్యక్తుల వివరాలు ఉన్నాయి. ఈ జాబితాను తొలగించాలని సీనియర్ అధికారి ఆదేశించినా%ొ%క్వామర్ ఔలం ఖాన్ , మనీష్ సిక్రావాల్ ఆలిస్ట్‌ను తొలగించకుండా తమవద్దే దాచుకుని%ొ%బ్లాక్‌మెయిల్ దందాకు తెరలేపారు. వీళ్లిద్దరూ ఈ డేటాను ఉపయోగించి%ొ%ఐటీ రిటర్న్‌లో సమస్యలున్నాయని%ొ%జరిమానా కట్టకుంటే జైలే గతని తమ లిస్ట్‌లో ఉన్న పన్ను చెల్లింపుదారులను బెదిరించేవారు. అధికారిక ఈమెయిల్ చిరునామాల నుంచి మెస్సేజ్‌లు పంపి, అదనపు డాక్యుమెంట్లు సమర్పించాలంటూ భయపెట్టేవాళ్లు. తరువాత జరిమానా పేరుతో డబ్బు డిమాండ్ చేసేవారు. ఈ లావాదేవీలలో చార్టర్డ్ అకౌంటెంట్ భగత్ కీలక పాత్ర పోషించారు. ఎవర్నైతే ఐటీ అధికారులు బెదిరిస్తారో..ఆలిస్ట్ చార్టర్డ్ అకౌంటెంట్ భగత్‌కు చేరుతుంది. ఆ లిస్ట్ ప్రకారం డబ్బులు వసూలు చేసి ఆ ఐదుగురు అధికారులకు చేరవేసేవాడు. సీబీఐ దర్యాప్తులో లావాదేవీలన్నీ యూపీఐ ద్వారా జరిగినట్లు తేలింది. రూ. 20,000 నుంచి రూ. 1,00,000 వరకు ఉన్న లావాదేవీలు భగత్ ఖాతాకు, అలాగే అధికారులు. వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు బదిలీ అయినట్లు గుర్తించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో క్వామర్ ఔలం ఖాన్, మనీష్ సిక్రావాల్, గుల్నాజ్ రవూఫ్, కుతాడి శ్రీనివాస్ రావు, మొహమ్మద్ జావీద్ ఉన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మహానంది మార్చి 29 సూర్య న్యూస్:** మండలంలోని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహానంది మండల



కేంద్రం ఏం తిమ్మాపురం గ్రామంలోని చావుకి దగ్గర తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసిన మహానంది మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు. అనంతరం మండలంలోని ఆర్ఎస్ గాజుల పల్లె, గాలులపల్లి మసీదు పురం గ్రామాల్లోని టీడీపీ నేతలు ఉమామహేశ్వర్ రెడ్డి, నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సర్పంచ్ అస్లాం భాష ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాలను ఎగరవేసి కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో జయహో తెలుగుదేశం పార్టీ జోహార్ ఎన్టీఆర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ రూపు దిద్దారని కొనియాడారు. తెలుగుదేశం పాలనలోనే అణగారిన వర్గాలకు కులాలకు రాజకీయంగా సామాజికంగా గుర్తింపు లభించిందయన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదిస్తూ,పేదల జీవితాలకు పెన్నిధిగా అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా, బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శశికళ కొండారెడ్డి, శ్రీశైలం మాజీ దేవస్థానం ధర్మకర్త రవి స్వామి, ఒంటెద్దు ప్రతాపరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### 43 వ తెలుగుదేశం పార్టీ...
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**తాళ్ళపూడి మార్చి 29 సూర్య న్యూస్ :** మండలంలోని అన్నదేవరపేట గ్రామము లో ఈ రోజు 43 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదేవరపేటలో



తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కి పూల మాలలు వేసి జెండాను ఆవిష్కరించి , 43 వసంతాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ కి వెన్నంటి ఉన్న సీనియర్ నాయకులు , మరియు కార్యకర్తల త్యాగాలను గుర్తించి వారికి శాలువాలను కప్పి తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానాన్ని చాటు కోవటం జరిగిందని ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూచిపూడి హనుమంత రావు, కాకర్ల సత్యేంద్ర , కూచిపూడి గణేష్, తొండేపు భరత్, కూచిపూడి సూర్య తేజ, కూచిపూడి నరేంద్ర, రేగడమిల్లి పండు, జిట్టిమోలు రామకృష్ణ , పెనుగొండ బంగారు బాబు, తాత శ్రీను, పేరూరి రమణ, పోలోతు రాజు, కూచిపూడి శివ, విరమళ్ళ బంగారు బాబు, మేన్నీ సత్తిబాబు , కొండె రమణ ,ఐనాల గోపి, శ్రీకర్, గణేష్, రేగడమిల్లి దుర్గ ప్రసాద్, కొండె బంగారం, పాక అచ్చియ్య తదితరులు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనటం జరిగింది అని టిడిపి యువగళం నాయకులు తెలిపారు.

## బీటీపీ లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాయదుర్గం మార్చి 29 సూర్య న్యూస్** గుమ్మఘట్ట మండల కేంద్రంలోని బీటీపీ గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా



నిర్వహించారు. బీటీపీ గ్రామంలోని తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసిన అనంతరం గెస్ట్ హౌస్ లోఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో జయహో తెలుగుదేశం పార్టీ జోహార్ ఎన్టీఆర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ రూపు దిద్దారని కొనియాడారు. తెలుగుదేశం పాలనలోనే అణగారిన వర్గాలకు కులాలకు రాజకీయంగా సామాజికంగా గుర్తింపు లభించిందయన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదిస్తూ,పేదల జీవితాలకు పెన్నిధిగా అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా, బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నకృష్ణ, బెస్త మూర్తి, డీలర్ శివ, అంజి, రవిచంద్ర, జయరాములు,సూరి,కుమార్ స్వామి, రాజు,టిడిపినాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం తోనే అభివృద్ధి సాధ్యం

**44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి**

**విజయవాడ మార్చి 29 సూర్య న్యూస్** తెలుగుదేశం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు అన్నారు. శనివారం 44వ



డివిజన్లోని చెరువు సెంటర్, నాలుగు స్తంభాల సెంటర్లో తెలుగుదేశం 44 డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి నాయకత్వంలో తాము డివిజన్ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన నుండి ఉన్న సీనియర్ నాయకులు టైలర్ వెంకన్న, గుంజ ఏడుకొండలు లను శాలువా ,పూలమాలలతో సత్కరించి పూలమాల వేసి సత్కరించి జెండా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరపు దుర్గారావు, సత్యనారాయణ సింగ్,బడుగు గణేష్, కామా దేవరాజు, మంటి కోటేశ్వరరావు, లేళ్లపూడి పాల్, వెనుతిరుమిల్లి శ్రీను,హరికృష్ణ, సంభన బాబురావు,గల్లా భగవాన్ దాస్, అడపాక రామారావు, గుంజ యేసురాజు,పిల్లమూరి శ్రీనివాసరావు,ఎస్ కే బాజీ,శంకర్ శాస్త్రి,చాగంటి సుధాకర్,కట్ట సాంబయ్య, గుంజ గుర్రాజు, ఎస్ కే బాజీ, 44 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**మంత్రాలయం మార్చి 29 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాలు మేరకు క్లస్టర్ ఇన్ చార్జి యల్లారెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నాగ వెంకటేశప్ప స్వామి ముఖ్య అతిథిగా హాజరై తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం కోసమే స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించారు అని వారు అన్నారు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి



తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నేత విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వం లో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, మైనార్టీ జిల్లా కార్యదర్శి వగరూరు అబ్దుల్,చెట్నిపల్లి తిక్కస్వామి గౌడ్, యూనిట్ ఇన్ చార్జి వట్టేప్ప గారి నరసింహులు, ఈరన్న,సున్నం రామకృష్ణ,యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి యోబు,చెట్నిపల్లి రవి, మాలపల్లి భీమన్న ఆచారి,సూగురు మాజీ సర్పంచ్ ఈరన్న, సుజ్ఞాన్నాం,నవకోటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబుకు
## అభినందనలు

**విజయవాడ మార్చి 29 సూర్య న్యూస్** రవాణాశాఖ ఉద్యోగుల సంఘానికి జోనల్ అధ్యక్షులుగా మూడోవసారి ఎన్నికవ్వడం రాజుబాబు పై ఉద్యోగులకు ఉన్న నమ్మకమే



అందుకు కారణమని, ఉద్యోగులు మీమీద మరెంత భారం పెట్టినట్లేనని రాజుబాబును అన్నారు. స్థానిక బందరురోడ్డు లోని డిటిసి కార్యాలయంలో డిటిసి ఎ మోహన్ ను జోనల్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా యం. రాజుబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిటిసి ఎ మోహన్ మాట్లాడుతూ ఒక ఉద్యోగిగా తన విధులు నిర్వహిస్తూనే మరోపక్క సంఘంలో నాయకుడులా చురుకైన పాత్ర పోషించేవాడని రాజుబాబు ను కొనియాడారు. ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు, వాటిని పరిష్కరించివరకు వదిలిపెట్టేవాడుకాదని ఆయన అన్నారు. అధికారులకు ఉద్యోగులకు వారధిలా పనిచేసేవాడని అన్నారు. అనంతరం రాజుబాబుకు వారి కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు మాట్లాడుతూ జోన్2 లోని ఏడు జిల్లాలోని ఉద్యోగులు నామీద నమ్మకంతో మరల మూడోవసారి జోనల్ అధ్యక్షుడు గా ఎన్నికోవడం జరిగిందని, వాళ్ళ నమ్మకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా నాపై ఉన్నదని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలలోని ప్రతి ఆఫీసుకి వెళ్లి ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. మా విజయానికి కారకులైన ప్రతిఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ వేంకటేశ్వరరావు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 కు నూతనంగా ఎన్నికైన జోనల్ కోశాధికారి కె రామచంద్రరాజు, సంఘం పూర్వపు జోనల్ సహదక్షురాలు జి ఉష సుందరి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ సత్యనారాయణ, చంద్రకళ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలి

**మంత్రాలయం మార్చి 29 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం లోని ఆటో డ్రైవర్లు లకు యూనిఫాం ధరించాలని ఎస్ ఐ. శివాంజల్ సూచించారు. శనివారం



రాఘవేంద్ర స్వామి ముఖ ద్వారం ముందు ఆటో డ్రైవర్లు తో మాట్లాడుతూ యూనిఫాం, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలను ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్సు లేకుండా వాహనాలు నడిపిన చో కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాహనము నందు అధిక కెపాసిటీ వేసిన జులుమానా విధించడం జరుగుతుందని అన్నారు.

### అంగన్వాడీ కేంద్రంలో ముందస్తుగా
## పండుగ వేడుకలు

**మహానంది మార్చి 29 సూర్య న్యూస్** గాజులపల్లి గ్రామం ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం 2 లో ముందస్తుగా ఉగాది, రంజాన్ పండుగ వేడుకలను పురస్కరించుకొని



అంగన్వాడీ టీచర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ పండుగల విశిష్టతను ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి తెలుసుకోవాలనే ఉద్దేశంతో, అంగన్వాడీ కేంద్రంలో అన్ని రకాల పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పండుగల విశిష్టత గురించి తెలియజేశారు.

### పాలసముద్రం లో ఘనంగా...
## టిడిపి ఆవిర్భావ దినోత్సవం


**గోరంట్ల మార్చి 29 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలో శనివారం ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.




ఈ సందర్భంగా పాల సముద్రం గ్రామంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీ కే పార్థసారథి ఆదేశాల మేరకు తెలుగు దేశం జెండాను ఎగురవేసి దివంగత నేత ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జై తెలుగుదేశం జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సాధికారిక మెంబర్ బెల్లాల చెరువు చంద్ర, క్లస్టర్ ఇన్చార్జి మనోహర్,పంచాయితీ కన్వీనర్ జయచంద్ర రెడ్డి,తెలుగు దేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు మూర్తి, గంగాధర్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొలిమిసుబహాన్, సంజీవప్ప, రామలింగారెడ్డి, అశ్వర్థ నారాయణ,సన్నీ,భజంత్రి రామంజి,ఇర్షాద్(డీలర్), యువనాయకులు బాబా, వెట్టి మల్లి, శంకర్,సుధాకర్, చైతన్య, అశోక్ గంటన్నగారి, లక్ష్మినారాయణ, నారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ అంజి,కా అంజి,వెంకటేష్,రాగిమాకుల పల్లి బాలు, నాగరాజు, వెంకటేష్ కాటేపల్లి, ఓబులేసు,పెనుకొండ గోపి,కొట్టూరు లక్ష్మి నారాయనప్ప, అక్లనాయక్,జగదీష్,రామరాజు వడిగేపల్లి పంచాయితీ నాయకులు హరీష్ రెడ్డి,సుబ్రమణ్యం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తెలుగుదేశం పార్టీ
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ధర్మవరం మార్చి 29 సూర్య న్యూస్** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం నందు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు





పరిటాల శ్రీరామ్ తో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు పార్టీ వ్యవస్థాపకులైన నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలర్పించి అతర్వాత పార్టీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరించి, పార్టీ నినాదాలు మధ్య ఎన్టీఆర్ మరియు పరిటాల రవీంద్ర గారి చిత్రపటాలకు నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు తర్వాతి పరిస్థితులను పూర్తిగా విశ్లేషిస్తూ ప్రతి పేదోడికి కూడు, గుడ్డ, గూడు, నినాదంతో తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత అతి సామాన్యులకు సైతం రాజకీయ అవకాశం కల్పించి ప్రజా చైతన్యానికి పెద్దపీట వేసిందని కొనియాడుతూ ఇక ముమ్ముందు నిత్యం ప్రజలతో మమేకమై కార్యకర్తలే పార్టీపరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

## తెలుగు వారి తొలి పండుగ ఉగాది శుభాకాంక్షలు – మాజీ మంత్రి వెలంపల్లి

**విజయవాడ మార్చి 29 సూర్య న్యూస్** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను తెలియస్తూ మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం నాడు బ్రాహ్మణ వీధిలోని, తన కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేసారు



ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల తొలి పండుగ ఉగాది అని, ఉగాది పండుగ ప్రకృతి పండుగని, జీవితం సకల అనుభూతుల మిశ్రమని అదే ఉగాది పచ్చడి తెలియజెప్పే నిజమని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టశ్వర్యాలు భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ రాష్ట్ర ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు.

### చింతలపూడి సబ్ జైలు సందర్శించిన....
# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం సునీల్ కుమార్

**చింతలపూడి మార్చి 29 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఎం సునీల్ కుమార్ శనివారం చింతలపూడి సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నిందితుల కేసుల వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు మంచినీటి సౌకర్యాలు అనారోగ్యంగా ఉన్న వారి గురించి ఆరా తీశారు. జైలు ప్రాంగణంలో ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కేకేవి బుల్లి కృష్ణ, చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్. మధు బాబు పానల్ అడ్వకేట్ కే.అప్పయ్య,పి ఎల్ వి టి కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే.మాణిక్యాల





రావు, జైల్ సూపరెంటెంట్ కృపానందం ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావంతోనే...

# తెలుగు జాతికి నవోదయం..

**-అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**టిడిపి జెండా.... ప్రజా అభ్యుదయానికి ఎజెండా అంటూ పార్టీ శ్రేణులు వెల్లడి**

**వాడవాడలా ఘనంగా టిడిపి 43,,వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**ఎన్టీఆర్ అమర్ రహే హై.. జయహో..జయహో అంటూ నినాదాలు**

**మండల క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్**

**చిన్నగొట్టిగల్లు మార్చి 29 సూర్య న్యూస్** నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే, తెలుగుజాతికి నవోదయం కలిగిందని ఆ పార్టీ చిన్నగొట్టిగల్లు



మండల అధ్యక్షుడు బెల్లం కొండ మురళి అన్నారు. శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలు మేరకు తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిన్నగొట్టిగల్లు మండలంలోని ప్రతి పంచాయతీలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలు దిశలా చాటింది ఎన్టీఆర్ మాత్రమేనన్నారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన 9 నెలలలోనే ప్రభంజనాన్ని సృష్టించేలా సంక్షేమ పథకాలను అమలు చేసి పేదోళ్ల పాలిట ఆరాధ దైవంగా మారారని అన్నారు. అంతేకాకుండా రాజకీయరంగంలోనూ, సినీ రంగంలోనూ ఎన్టీఆర్ కు సాటి ఎవ్వరూ లేరని అన్నారు. మాజీ జెడ్పిటిసి శోభ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉన్నత విద్యను అందించిన ఎన్టీఆర్,ఒక విజన్ ఉన్న వర్సిటీ అని అన్నారు.సమాజమే ఒక దేవాలయం ,ప్రజలే నా దేవుళ్ళు అంటూ నినాదించి,ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలను అమలు చేసిన ఘనత ఎన్టీ రామారావుదేనని అన్నారు.టిడిపి సీనియర్ నాయకుడు మునస్వామి నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలుగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. కోటి మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడం గర్వకారణమన్నారు. ప్రజా అభ్యుదయానికి తెలుగుదేశం పార్టీ ఒక ఎజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు . నారా చంద్రబాబు నాయుడే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అని అన్నారు .భాకారాపేట మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ క్యాడర్ను పటిష్టం చేసి తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి అహర్నిషలుగా కృషి చేద్దామంటూ ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం భారీగా కేక్ ను కట్ చేసి ఒకరికొకరు పంచిపెట్టుకుంటూ ఎన్టీఆర్ అమర్ రహే హై.. జయహో బాబు జయహో అంటూ నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి సర్పంచ్ నాగ చెంగమ నాయుడు,మదన్ మోహన్, మల్లికార్జున్ రెడ్డి మాజీ సర్పంచులు,,అనంత చంద్రశేఖర్, గురుమూర్తి, మౌలాలి, నీటి తీరువ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు , జేడీ బాలాజీ, ప్రతాప్ రెడ్డి,జయచంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ సహదేవ రెడ్డి, రవీంద్రారెడ్డి, కుమారస్వామి రెడ్డి, వెంకటరత్నం, చోటి మస్తాన్, చిట్టిబాబు నాయుడు రామచంద్ర రఫీ,జనార్దన్ శెట్టి, మల్లికార్జున రెడ్డి, ఆర్విరమణారెడ్డి, పాల రమణ సురేంద్ర నాయుడు, దాము, నాగభూషణ రెడ్డి వెంకటరమణ, మోహన, చిరంజీవి ,కృష్ణ కాకి వెంకటరమణ,వెంకీ,గుంతాటి మురళి,హైదర్ వల్లి సురేష్ నాయుడు కిషోర్ మళ్లీ నారాయణ జై చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతలపూడి మార్చి 29 సూర్య న్యూస్ :** పట్టణంలో తెలుగుదేశం పార్టీ 43,వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా




చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం జెండా ను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా విశేష కృషి చేశారని ఎమ్మెల్యే అన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్తారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే బాటలో పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి అత్యుత్తమ సేవలు అందించిన వారికీ సన్మానం చేశారు, అనంతరం సి ఎం ఆర్ ఫ్ చెక్కులు పంపిణి చేశారు, ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 19 వార్డులో ఘనంగా....

# టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న 19వ వార్డు ఇంచార్జ్ కోడూరు జగదీష్**

**నంద్యాల మార్చి 29 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు నంద్యాల పట్టణంలోని 19 వ వార్డు



పొన్నాపురం లో తెలుగు దేశం పార్టీ జెండా ఎగర వేసిన కోడూరు జగదీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాలను ఎగరవేసి కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో జయహో తెలుగుదేశం పార్టీ జోహార్ ఎన్టీఆర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మన ఎమ్మెల్యే న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ రూపు దిద్దారని కొనియాడారు.తెలుగుదేశం పాలనలోనే అణగారిన వర్గాలకు కులాలకు రాజకీయంగా సామాజికంగా గుర్తింపు లభించిందయన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదిస్తూ,పేదల జీవితాలకు పెన్నిధిగా అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా, బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చారని కొనియాడారు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి కౌలు రైతుకు

# 20వేల రూపాయలు అందించాలి

**కౌలు రైతులకు సంక్షేమ, సమగ్ర చట్టం తీసుకురావాలి**

**కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, బ్యాంకు రుణాలు ఇవ్వాలి...సీపీఐ,కౌలు రైతుసంఘం నాయకుల డిమాండ్**

**దేవనకొండమార్చి 29 సూర్య న్యూస్ :** కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తూ, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులకు సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సి.కృష్ణ, కౌలు రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, కోదండ, సుల్తాన్ లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా లిసిపిఐ,ఏపీ రైతు సంఘంలి ఆధ్వర్యంలో శనివారం దేవనకొండ రైతు భరోసా



కేంద్రం ముందు ఆందోళన నిర్వహించి అనంతరం అగ్రికల్చర్ అసిస్టెంట్ రంగాచారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులకు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90%, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70% వ్యవసాయం కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుం దన్నారు. కౌలు రైతులకు బ్యాంకుల నుంచి ఎలాంటి రుణాలు కానీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు కూడా ఇవ్వడం లేదన్నారు. తక్షణమే కౌలు రైతులని ప్రభుత్వం గుర్తించి కౌలు రైతుల సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బ్యాంకులలో రుణాలు ఇచ్చి ప్రభుత్వము ద్వారా వచ్చే పథకాలు కూడా వర్తింప చేయాలని వారన్నారు. కౌలు గుర్తింపు కార్డు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూపు ఏర్పాటు చేసి వడ్డీలేని పంట రుణాలు అందించాలన్నారు. భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేలు పెట్టుబడి సాయం అందించాలన్నారు. ఇటీవల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులు, కౌలు రైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు వీరాంజినేయులు, రఫీ, మద్దిలేటి,గోపాల్, బాబు, బాషా, రమేషు, లక్ష్మయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా 43వ

# టిడిపి పార్టీ దినోత్సవ వేడుకలు

**విడవలూరు మార్చి 29 సూర్య న్యూస్ :** విడవలూరు మండలం రామచర్థంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నాడు ఆవుల వాసు



శ్రీహరికోట గోపి ఆధ్వర్యంలో టిడిపి 43వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ తీర్థం సెంటర్లో, పాతూరు సెంటర్లో టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా ఆవిష్కరణ దినోత్సవం నిర్వహించారు. కేకు కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పెట్టారు. ఈ సందర్భంగా టిడిపి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్టీ రామారావు పార్టీని స్థాపించి 43 సంవత్సరాలు గడవటంతో టీడీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రమణయ్య, వెంకయ్య టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న మండల సర్వసభ్య సమావేశం

**విడవలూరు మార్చి 29 సూర్య న్యూస్ :** వచ్చేనెల 2 తేదీన విడవలూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కొత్తగా ఎంపికైన ఎంపీపీ ఏకుల .శేషమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ సమావేశానికి మండల అధికారులు పంచాయతీ కార్యదర్శి పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు

# సేవలు అందించాలి

**శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్**

**చింతలపూడి మార్చి 29 సూర్య న్యూస్** కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు సేవలందించాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్



అన్నారు.చింతలపూడి ఏరియా ఆసుపత్రికి విచ్చేసిన రోషన్ కుమార్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో గ్యాలరీని పరిశీలించిన తర్వాత ఈరోజు తెలుగుదేశం పార్టీ 43,వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలోని రోగులందరికీ పండ్లు రొట్టె పంచిపెట్టి అనంతరం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంనకు ముఖ్యఅతిథిగా హాజరై నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండి, ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలందించాలని, పలు సూచనలు చేసిన అనంతరం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్టెమి ప్రోగ్రాం కి సంబంధించిన బ్రోచర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోంద్రు దేవా, సూపరిండెంట్ డాక్టర్ నారాయణరావు,ఆర్ఎంఓ డాక్టర్ దీప్తి, డాక్టర్ రసూల్, డాక్టర్ విజయలక్ష్మి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సి బెళగల్ మండలంలో తెలుగుదేశం పార్టీ

# 43వ ఆవిర్భావ వేడుకలు

**సి.బెళగల్ మార్చి 29 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక ఎన్టీఆర్ పార్కులో మరియు బస్టాండ్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు సిబెళగల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తల, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి,అనంతరం సి బెళగల్ మండల మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తిచేసు కుందని కీర్తిశేషులు నందమూరి తారక రామారావు పార్టీని స్తాపించి 9 నెలలకే అధికారంలోకి తెచ్చిన మహాను భావుడని,సమితీలను తీసివేసి మండల వ్యవస్థను





ఏర్పాటుచేసిన గొప్ప నాయకుడని,రెండు రూపాయలకే కిలో బియ్యం, మొదలగు గొప్ప పథకాలను ఆవిష్కరించిన గొప్పరాజకీయవేత్తఅనితెలియజేశారు,అనంతరం పెమెర భీమన్న మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికీ 43 సంవత్సరాలు పూర్తిచేసుకుందని, పార్టీ సంక్షేమం కోసం గెలుపు కోసం, పనిచేసిన ప్రతి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సి.బెళగల్ ఎంపిటిసి సభ్యులు ఈరన్న గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సి.బెలగల్ మండలంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో విజయం సాధించడానికి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం పోలకల్ టిడిపి సీనియర్ నాయకులు అమర్నాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని, పేదల సంక్షేమానికి ఎప్పుడు తోడుగా ఉంటుందని,ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్ తెలుగుదేశం పార్టీని ఆ దిశగా నడుపుతున్నారని మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ ఆవిర్భావ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలకల్ తిమ్మప్ప, బాలాజీ వెంకటేశు, మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, పేమెరా భీమన్న, సి.బెళగల్ మాజీ ఎంపిటిసి ధనుంజయ, పోలకల్ అమర్నాథ్, మైనార్టీ నాయకులు దూద్వలి, గౌస్, వలి, బురాన్ దొడ్డి వెంకటేష్, పేమెరా నాగరాజు, చికెన్ ఈరన్న, కమల్, స్కూల్ కమిటీ చైర్మన్ గోవిందు, బుడ్డన్న తదితర నాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొని తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## పట్టాదారు పాసుబుక్ కి ఆధార్...

# అనుసంధానం తప్పనిసరి

**: వీఆర్వో ఆనంద్ కుమార్ నాయుడు**

**దేవనకొండ మార్చి 29 సూర్య న్యూస్:** పట్టాదారు పాసుబుక్ కి ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని వీఆర్వో ఆనంద్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ భూములు కలిగి ఉన్న రైతులు మీయొక్క ఖాతా నెంబర్ కు ఆధార్ అనుసంధానం చేసినట్లయితే ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తిస్తారని కావున పెండింగ్లో ఉన్న రైతుల వివరాలను సచివాలయం దగ్గరకు వెళ్లి అనుసంధాన ప్రక్రియను రైతులు చేసుకోవాలని వారు కోరారు.



# కలెక్టర్ దగ్గరికి పోతే మేము చెయ్యాలా అంటున్న తహసిల్దార్..!


**నీవు కలెక్టర్ దగ్గర పో ఎమ్మెల్యే దగ్గర పో ...దళిత మహిళను బెదిరిస్తున్న విడవలూరు తహసిల్దార్..?**

**విడవలూరు మార్చి 29 సూర్య న్యూస్ :** నీవు ఎక్కడికి వెళ్ళినా నేనే పని చేయాలి నీవు కలెక్టర్ దగ్గరికి పో ఎమ్మెల్యే దగ్గర పోఎవరి దగ్గరికి పోయినా నా దగ్గరికి రావాలి అంటూ ఓ దళిత మహిళను బెదిరింపులకు ఆందోళనలకు గురి చేస్తున్నాడంటూ ఆ దళిత మహిళ శనివారం నాడు విలేకరుల వద్ద వాపోయింది. దీనిపై తాసిల్దార్ ను ప్రశ్నించగా మొహం చాటేస్తున్నాడు . విడవలూరు గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 12 24 లో 9 ఎకరాల 81 సెంటు భూమి ఉంది. ఈ భూమి డైగ్లాట్ ప్రకారం పశువుల మంద బైలు. దీంట్లో బాధ్యతరాలు కు ఒక ఎకరా 70 సెంట్లు ఉంది. ఆమె శిస్తు రసీదులు,అడంగల్, ఎంజాయ్ మెంట్ మ్యానువల్ కాపీలు కలిగి ఉంది. ఈ ఆధారాలతో ఆమె భూమికి వన్ బి అడంగల్ కావాలని పలుమార్లు తాసిల్దార్ ను కలిసి విన్నవించుకున్నానని తెలిపారు. ఆమె విఆర్ఓ ఆర్ఐ తాసిల్దార్ చుట్టూ పలుమార్లు తిరిగిన కానీ అధికారుల స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రీ సర్వేలో ఆమె భూమిను పేర్నాటి శ్రమతమ్మ భర్త గోపాల్ రెడ్డి పేరుతో వన్ బి అడంగల్ లో నమోదు అయి ఉన్నట్లు తెలిసి ఆమె జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్న గ్రీన్సెల్ కు దరఖాస్తు చేసుకుంది. భూస్వాముల వద్ద లంచాలు తీసుకున్న వీఆర్వో ఆర్ ఐ తాసిల్దారు ఆ భూమిని రీ సర్వేలో భిన్నాలు పెట్టి భూస్వాములకు కట్టబెట్టి ఆమెను ఇబ్బందులకు గురి చేస్తూ ఆమెను బెదిరింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. నేను ఒక ఎస్సీ కులానికి చెందటంతో నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె తెలిపారు. నా బిడ్డను దేశాన్ని కాపాడటానికి పంపిచాను నా భూమిని కాపాడమని ఈ రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూ ఉంటే వీరు లంచాలు ఇవ్వమంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిగారు స్పందించి నా భూమిని నాకు ఇప్పించాలని ఆమె కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నంద్యాల మార్చి 29 సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలో 19వ వార్డు కాలనీ లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా



నిర్వహించారు. 19 వార్డులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసిన అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో జయహో తెలుగుదేశం పార్టీ జోహార్ ఎన్టీఆర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా 19వ వార్డు ఇంచార్జ్ షేక్ కమల్ భాష మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ రూపు దిద్దారని కొనియాడారు. తెలుగుదేశం పాలనలోనే అణగారిన వర్గాలకు కులాలకు రాజకీయంగా సామాజికంగా గుర్తింపు లభించిందయన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదిస్తూ,పేదల జీవితాలకు పెన్నిధిగా అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా, బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో19వ వార్డు టిడిపి ఇంచార్జ్ కమాల్ బాష,విద్యా కమిటి చైర్మన్ మహబూబ్ బాష,మాజీ ఎంపిటిసి కుమారుడు జనార్ధన్ గౌడ్,టిడిపి సీనియర్ నాయకులు బాదుల్ల,వెంకట రమణ,వడ్డే జనార్ధన్,టిడిపి పార్టీ నాయకులు నాగేశం,అబ్దుల్లా, కుళాయి,మైలి,సుభాన్,పప్పు హుసేని,కాజా శంకర్,టైలర్ బాష,చలపతి,పుట్టా నాగరాజు,బూతు ఇంచార్జ్ లు జగదీశ్ ,ప్రసాద్గౌడ్,సురేష్,ముత్తుజాకూటమినాయకులుకార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# 104 బసాపురం గ్రామంలో వీధి కుక్కలు బెడద

**ఆదోని మార్చి( రూరల్ ) 29 సూర్య న్యూస్** మాల మహానాడు ఆదోని డివిజన్ అధ్యక్షుడు బసాపురం ఎల్లప్ప మాట్లాడుతూ104 బస్సాపురం గ్రామ ప్రజలు మా యొక్క



విన్నపం విషయం ఆదోనీ ఎంపీడిఓకి. ఎల్ఐసి కాలవ రోడ్డుకి రెండు వైపులా ముళ్ళ కంపులు పేర్కొపోయింది స్థలము104 బసాపురం గ్రామం నుండి వి కొండాపురం వరకు ఎప్పుడు టూ వీలర్ ఫోర్ వీలర్ వెహికల్స్ పొలాలకు నీళ్లు కట్ట దానికి నిత్యం రద్దీగా ఉండే రోడ్డు దాన్ని దృష్టిలో ఉంచుకొని ముళ్ళ కంపనీ ముఖ్యంగా కాల్వ పక్కన లింగయ్య కొట్టం దగ్గర ముళ్ళకంప విపరీతంగా పేరుకుపోయింది తొందరగా తొలగించవలసిందిగా లేనిపక్షంలో ప్రమాదాలు జరిగే విధంగా పరిస్థితి ఉంది అదేవిధంగా 104 బసాపురం గ్రామంలో వీధి కుక్కలు చాలా ఉన్నాయి వాటి మీద కూడా చర్య తీసుకోవాలి వాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉంది. మరియు బైపాస్ రోడ్డు 104బసాపురం గ్రామానికి వెళ్ళే దారి మంత్రాలయం కు వెళ్లే దారి ఆలూరు కు వెళ్లే దారి ఆదోని కొచ్చేదారి 2011 డిసెంబర్ లో యాక్సిడెంట్ అయ్యి ఐదు మంది చనిపోయినరూ దాన్ని దృష్టిలో పెట్టుకొని స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని మా యొక్క డిమాండ్ చేస్తున్నాం.

## పినపాక నియోజవర్గ ప్రజలకు ఉగాది,
# రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి**


**పినపాక మార్చి 29 సూర్య న్యూస్** చైత్ర శుద్ధ పాడ్యమి నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ 2025 మార్చి 30 ఆదివారం వస్తుందని, ప్రస్తుతం ప్రజలు 2024



క్రోధినామ సంవత్సరంలో ఉన్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి స్థానిక రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో శనివారం సూర్య వెలుగు రిపోర్టర్ తో ఉగాది,రంజాన్ పండుగ ల సందర్భంగా పినపాక నియోజక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 మార్చి 30 నుంచి విశ్వావసు నామ సంవత్సరం లో అడుగు పెట్టబోతున్నామని అలాగే, గతంలో విశ్వాసు నామ సంవత్సరం 1965-1966 లో వచ్చిందని, తిరిగి మరలా 2025లో విశ్వాసమ నామ సంవత్సరం రావడం దేశప్రజలకు మరింత అభివృద్ధి జరిగేలా పలాలు అందాలని కోరారు. అదేవిధంగా ముస్లిం సోదరులు రంజాన్ మాసం వచ్చిందంటే కఠిన దీక్షతో ఉపవాస వ్రతాలు చేసి తమ భక్తిని చాటుకుంటారని తెలిపారు. ఖురాన్ గ్రంథంలో ఒక వాక్యం విశ్వాసులారా గత దైవ ప్రవక్తల తో అనుసరించే వారికి ఎలా ఉప వాసాలు విధిగా నిర్ణయించ బడ్డాయో, అలాగే మీలో భయ భక్తులు జయించడానికి అదేవిధంగా ఇప్పుడు మీకు కూడా ఉపవాస వ్రతాలు నిర్మించబడ్డాయని ఖురాన్ గ్రంథంలో లికించ బడ్డా యని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఒకరోజు తేడాతో హిందువులు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను దేశమంతా పవిత్రంగా జరుపుకుంటారు, అదేవిధంగా రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రపంచం అంతా కఠిన ఉపవాస వ్రతాలు చేసి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకుంటున్న ప్రజలకు, పినపాక నియోజకవర్గం హిందూ, ముస్లిం సోదరులకు ఉగాది, రంజాన్ పండగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతి ఇంటా సంతోషాలు చేకూరాలని గురజాల గోపి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆదోని మార్చి (రూరల్) 29సూర్య న్యూస్** మండల పరిధిలోని చాగి గ్రామంలో శనివారం టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదోని నియోజకవర్గం



టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు గారి ఆదేశాలు మేరకు టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, బిఎస్ఎన్ఎల్ టిఏసి నెంబర్ చాగి మల్లికార్జున్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా టిడిపి పార్టీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు మరొకసారి టిడిపి పార్టీ ఎన్డీఏ కూటమితో కలిసి అత్యధిక మెజార్టీతో పరిపాలన సాగిస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం ఆదోని పట్టణం లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛాగి రామన్న గౌడ్, రాము, గుళేప్ప, చెన్న బసవ, మహాదేవప్ప, ఎల్లప్ప, బసవరాజు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తా

## రంజాన్ తోఫా పంపిణీలో ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ మార్చి 29 సూర్య న్యూస్** మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తూ ప్రజల జీవన ప్రమాణాల ను మెరుగుపరుస్తానని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ ను పురస్కరించుకొని శనివారం భవానీపురంలోని హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ దర్గా లో కూటమి నేతలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికముస్లిం, మైనార్టీ సోదర ,సోదరీమణులకు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా కూటమి నేతలతో కలిసి రంజాన్ తోఫా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కుల మతాలకతీతంగా అఖండ మెజారిటీ తో గెలిపించిన ముస్లిం, సోదరులకు మైనార్టీలకు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానన్నారు. పవిత్ర ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేయడం హర్షణీయమన్నారు. పశ్చిమ లో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. పేద ముస్లిం, మైనారిటీ



వర్గాల సంక్షేమం కోసం ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.వచ్చే ఏడాది రంజాన్ కి జీవన ప్రమాణాలు, ఇతర మౌలిక సదుపాయాలను గతం కన్నా మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రణాళికా బద్దంగా పశ్చిమను అభివృద్ధి పరుస్తామని తెలిపారు. టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ సుఖ సంతోషాల మధ్య ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకోవడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి అనేక వేల మందికి రంజాన్ తోఫాను అందిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాలను సమానంగా చూస్తూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టడానికి సుజనా చౌదరి నిరంతరం పాటుపడుతున్నారన్నారు. పేద ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫా అందించినందుకు ముస్లిం సమాజం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , బొమ్మసాని సుబ్బారావు, అబ్దుల్ ఖాదర్, బుల్లా విజయ్ కుమార్, ముస్తాక్ అహ్మద్, దుర్భేశుల హుస్సేన్ , ఏలూరి సాయి శరత్, తిరుపతి సురేష్, పైలా సురేష్,మంటి కోటేశ్వరరావు, మహేష్, ముదిగొండ శివ, మల్లెపు విజయలక్ష్మి, తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

## ముస్లిం కబారస్తనకు విరాళంగా....
# 40వేలు విలువ చేసే పంపు మోటర్

**టీడీపీ నాయకుడి దాతృత్వం**


**రాయదుర్గం మార్చి 29 సూర్య న్యూస్:** నియోజకవర్గం గుమ్మఘట్ట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మతసామరస్యానికి నిదర్శనంగా పల్లెటూరు సర్వ మతాలు, సర్వ



కులాల కలయికగా కలిసిమెలిసి ఉండే మారుమూల గ్రామంలో, 18 ముస్లిం కుటుంబాలు ఉన్నాయి. వీళ్ళందరూ కూడా ఒక కుటుంబంగా మసీదు, కాబరస్తాన్, ఈద్గ అభివృద్ధి కోసం నడుం భిగించారు, గత కొద్ది సంవత్సరాలగా కాబరస్తాన్, ఈద్గ కోసం ప్రతి ఇంటి నుంచి చెరో కొంత నగదు సేకరించారు, ఈ సంవత్సరం విరాళాలు సేకరించి కొత్త ఈద్గ కు పునాదులు వేసి పూర్తి చేశారు,కాబరస్తాన్ లో నీటి సమస్య ఉందని భావించి సాయం కోరగా గొప్ప మానవతా దాతృత్వం తో స్పందించి గొల్లపల్లి గ్రామ టీడీపీ నాయకులు ముత్తయ్య గారు పంపు మోటార్ విరాళంగా ఇచ్చి దగ్గరుండి మోటార్ దించి నీళ్లు వదిలారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ మేము ఇక్కడ నీటి సౌలభ్యం లేక చాలా ఇబ్బంది పడేవాళ్ళమని, ట్యాంక్ లతో నీళ్లు తెచ్చుకోనే వాళ్ళమని, మా ఇబ్బంది చూసి మా గ్రామ అభివృద్ధిలో భాగమై మాకు ఈ సాయం చేసిన ముత్తయ్య గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, మసీద్ కు కాంపౌండ్ లేదు, కాబరస్తాన్ కు కాంపౌండ్ లేదు, విటాన్నింటిని దృష్టిలో ఉంచుకొని అందరు ఏకమై సోదరాభవం తో ముందుకు సాగుతున్నామని, ప్రభుత్వం నుంచి వచ్చే మౌలానా, ఇమామ్ లా పరితోషికం అందించి, సహకరిస్తే ఇక్కడ ఉన్న ముస్లిం మతస్థులకు ఎంతో సహకారంగా ఉంటుంది అని చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ గోవిందప్ప, ముత్తయ్య, సత్తి గొల్లపల్లి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## లింగాలలో ఘనంగా తెలుగుదేశం పార్టీ
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లింగాల మార్చి 29సూర్య న్యూస్:** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల బస్ స్టాప్ వద్ద



తెదేపా నాయకులు తెలుగు దేశ0 పార్టీ జెండా ను ఆవిష్కరించి ఎన్టీఆర్ ఫోటో కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి, టిడిపి ఇన్చార్జి విశ్వనాథరెడ్డి, గునకనపల్లె గడ్డం,అమర్ నాథ్ యాదవ్, అభిలాష్ యాదవ్, రాఘవ రెడ్డి, గంగిరెడ్డి, నవీన్,రెడ్డి , సూర్య ప్రకాశ్ రెడ్డి,శివ, గంగాధర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రాజగోపాల్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధన కోసం
# కృషి చేద్దాం : సీపీఎం పిలుపు

**జగ్గయ్యపేట మార్చి29 సూర్య న్యూస్ :** అమరవీరుల ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు ఎనలేని కృషి చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ, దంతాల



వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగా రావులు అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శుక్రవారం రాత్రి కామ్రేడ్ గొట్టిముక్కల సైదారెడ్డి 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జెండాను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు ఆవిష్కరించారు.గొట్టేముక్కల సైదారెడ్డి, మోరే బుజ్జి బాబయ్య, మోరే బక్కమ్మ ల స్థూపాలకు కోటా కృష్ణ, పుట్టం పుల్లారావు, కాకనబోయిన సుబ్బారావు లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ సైదారెడ్డి పార్టీ కోసం, పేద ప్రజల సమస్యల కోసం ఎంతో కృషి చేశారని, గ్రామ సర్పంచిగా గ్రామ అభివృద్ధి చేశారన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా పార్టీ వారేనని, అటువంటి త్యాగదనులను స్మరించుకోవడం ఎంతో ముఖ్యమని, అటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు. సిపిఎం పార్టీ మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, నాయకులు రావెళ్ల శేషు, బాలు, కె వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ మియా, షేక్ మీర సాహెబ్, ఎస్ రామనాథం, మాబు సుభాని, పి హనుమంతరావు, షేక్ బడే మియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ...
# ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి 38 వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి**

**నంద్యాల మార్చి 29 సూర్య న్యూస్ :** నంద్యాల టౌన్ లో 38 వార్డు వైయస్సార్ నగర్ 37 వార్డ్ నందమూరి నగర్ లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా



జరిగాయి నంద్యాల ఎమ్మెల్యే మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరుకు ఆదేశా లు తో ఈ కార్యక్రమంలో 38 వార్డ్ ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేశారు అనంతరం వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షే మం కోసమే స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించారు అని వారు అన్నారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,యువ నేత విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నాయకత్వం లో ఆంధ్ర రాష్ట్రం మరియు నంద్యాల నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తాయని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు టిడిపి నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

## ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట మార్చి29 సూర్య న్యూస్:** ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య)పిలుపు నిచ్చారు.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే తాతయ్య స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు జాతి కోసం 1983 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించి, 9 నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని కొనియాడారు.అణగారిన వర్గాల కోసమే ఎన్టీఆర్ ఈ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఈ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, చంద్రబాబు నాయుడు అడుగు జాడల్లో నడవాలని తాతయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ,గింజుపల్లి రమేష్, దూళిపాళ్ల లక్ష్మణరావు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు,ఇద్రి మదార్, షేక్ జమీర్, తోట శంకర్, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు,మారేపల్లి భాష,గోగుల



నరసింహారావు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, సామినేని మనోహర్, కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకట్రావు, షేక్ ఖాసిం, సూర్యదేవర రాంప్రసాద్, వేదులాపురి సైదా, కర్ల జోజి, మీసాల చిట్టిబాబు,మల్లెల కొండ, కటికల అనిల్, క్రీ చిన్న, నూకల బాలకృష్ణ, భోజరాజు,మెడక కోటేశ్వరరావు, కోటగిరి సుధాకర్, షేక్ సీతారాములు, కేళి నాగేశ్వరరావు,నల్లజాల రామకృష్ణ, తాళ్లూరి సోమయ్య, ఓర్సు వీరన్న, వేముల రామకృష్ణ, కళ్యాణం సూర్యప్రకాష్,యామర్తి బోస్ యాదవ్, తాండవ కృష్ణ, చిలుకూరి కార్తీక్, గింజుపల్లి కృష్ణ, షేక్ అక్బర్, దగ్గుపాటి శ్రీను,గాలం శ్రీను, గుంజ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## ఘనంగా తెలుగుదేశం పార్టీ...
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దేవనకొండ మార్చి 29 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ సీనియర్ నాయకులు బడిగింజల రంగన్న, ఆకుల



వీరేష్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తిచేసుకుని 43వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఈధుల దేవరబండ సుభాన్, మలకన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, వెలమకూరు భాస్కర్ ,రాజసాహెబ్ , మస్తాన్ మాట్లాడుతూ సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్నా నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించారని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందన్నారు. ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాల ఏర్పాటు, ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల బండ్లయ్య, ఉప సర్పంచ్ సుభాన్, ఎంపీటీసీ తిమ్మప్ప, నాగేష్, వీరేష్, ఆకుల సిద్ధ, నాగేశ్వరరావు, పిండం చాంద్ భాషా, టీవీ రామంజి, కాశీం, మురళి,బాల రంగడు, మజీద్, జనసేన ,బిజెపి నాయకులు ఉ ఉచ్చిరప్ప, బోడబండ రవి ,గంపరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో యువతకు...
# స్వీయరక్షణ అవసరం

**జశ్వంత్ యాదవ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి**

**రావులపాలెం మార్చి29 సూర్య న్యూస్:** విద్యార్థి దశలో ఉన్న యువతకు స్వీయరక్షణ ఎంతో అవుసరం అని కొత్తపేట లీగల్ సర్వీసెస్ అథారిటీ,ప్రిన్సిపిల్ జూనియర్ సివిల్



జడ్జి జశ్వంత్ యాదవ్ అన్నారు. మండలపరిధి పొడగట్లపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల లో వేజ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ పోతుమూడి శేషారత్నం అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు లో ముఖ్యఅతిథులుగా కొత్తపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జశ్వంత్ యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫర్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనేక చట్టాలు చేస్తుందని వాటిలో ఫోక్సో యాక్టు అత్యంత కీలకమైనదని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అనేక సంఘటనలు ఎంతో బాధాకరమని అటువంటివి పునరావృతం కాకుండా మనమందరం కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశలో ఉన్న యువతకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని వార తమ దృష్టిని చదువుపై కేంద్రీకరించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉద్బోధించారు. తాత్కాలిక ఆకర్షణకు లోను కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత టెక్నాలజీ వినియోగంలో యువత అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని,అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వీటిని వినియోగించాలనితెలియజేశారు. ఈసందర్భంగా వుయ్ లీడ్ ఉమన్ ఎన్ ఫర్మెంట్ పోష్టరును జడ్జి జశ్వంత్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు అల్లు భాస్కర్,ఎటి ప్రభాకర్, నిట్ల వాసు,కోటిపల్లి రామారావు,ఎంఈఓ ఆర్ నాగకుమార్, ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ,పాఠశాల ఎస్ ఎమ్ సి చైర్మన్ జాలాది సహదేవుడు,పోలీసు శాఖ, మహిళా పోలీసులు, పాత్రికేయులు గోపిశెట్టి రామచంద్రుడు గ్రామ పెద్దలు మెర్ల సత్యం, కర్రినాగరాజు, ఓరాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు వై రోహిత్, పి హాసిని,అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిపోగు ప్రతాప్ కుటుంబాన్ని
# ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్**

**దేవనకొండ మార్చి 29 సూర్య న్యూస్:** మండల పరిధిలోని తేర్నేకల్ గ్రామంలో శుక్రవారం నాడు విద్యుత్ ఘాతంతో మరణించిన గిరిపోగు ప్రతాప్ కుటుంబాన్ని



ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ గ్రామ సభ తర్వాత సభకు ఏర్పాటుచేసిన టెంటు తీసే సమయంలో విద్యుత్ ఘాతానికి గురై మరణించడం బాధాకరమని ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి సామాన్యుల బలవుతున్నారని తగిన జాగ్రత్తలు తీసుకోవడం అధికారులు బాధ్యతని పేర్కొన్నారు .ఆ కుటుంబానికి ఒకరికి ఉద్యోగం, 50 లక్షల పరిహారం ఇచ్చి ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ పార్టీ నాయకులు బజారి కెపి రాముడు మహబూబ్ బాషా సుధాకర్ రవీంద్ర తదితరులు విజ్ఞప్తి చేశారు.

## దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

**కొవ్వూరు మార్చి 29 సూర్య న్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కారింగుల సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థముగ వృద్ధాశ్రమాలకు రాజమండ్రి పట్టణంలోని రుతు



వృద్ధుల ఆశ్రమానికి, గుడ్ కేర్ వృద్ధాశ్రమానికి భోజనాలు తో పాటు చీరలు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటినాగరాజు, సీతామహాలక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం...ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్... టీడీపీలోనే కార్యకర్తలకు గౌరవం**

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పర్యవేక్షణలో పార్టీ మరింత పటిష్టం**

**తప్పుడు కేసుల నుంచి కార్యకర్తలకు త్వరలో విముక్తి...మహానాడులోగా అన్ని పదవుల పంపకం పూర్తి**

**పసుపు జెండా రెపరెపలే నా ధ్యేయం- రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ...రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**పెనుకొండ మార్చి 28 సూర్య న్యూస్ :** టీడీపీ వల్లే బడుగులకు రాజ్యాధికారం సాధ్యమైందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ జీవించే







ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ ప్రాధాన్యమిస్తోందన్నారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు జీవిత బీమా కల్పించిన పార్టీ కూడా టీడీపీయేనని స్పష్టంచేశారు. 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుకొండలో మంత్రి సవిత నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో పసుపు జెండాను మంత్రి ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారన్నారు. టీడీపీ స్థాపనతోనే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రోత్సాహంతో బడుగులు రాజ్యాధికారంలో భాగస్వామ్యయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు టీడీపీని మరింత పటిష్ట పరిచారన్నారు. ఒకవైపు పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, అభివృద్ధిపథంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ కృషితో టీడీపీ కార్యకర్తలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల జీవిత బీమా అందేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. పేద కార్యకర్తలు అనారోగ్యానికి గురైతే వారికి అండగా ఉంటున్నారన్నారు. కార్యకర్తల బిడ్డల చదువుకు, వివాహాలకు సైతం మంత్ర లోకేశ్ భరోసా ఇస్తున్నారన్నారు. కోటీ కి పైగా కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకుని, దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు.

**మహానాడులోగా పదవుల పంపకం:-** మే నెలాఖరులో జరిగే టీడీపీ మహానాడుకు కడప వేదికైందని మంత్రి సవిత వెల్లడించారు. మహానాడులో పార్టీ కమిటీలతో పాటు అనుబంధ కమిటీల పదవులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి బూత్ కు నలుగురు యువకులను నియమించనున్నట్లు తెలిపారు. వారికి ఉపాధి అవకాశాలు కూడా పార్టీయే చూసుకుంటుందన్నారు. నామినేటెడ్ పదవులు సైతం భర్తీ చేస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడిని కార్యకర్తలకే పదవుల్లో ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి:-** ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. దీపం పథకం-2కు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించి, అర్హులకు పథకం ఫలాలు అందజేయాలని కార్యకర్తలకు మంత్రి సవిత సూచించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను కూడా అమలు చేయబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు.

**గాలి కొచ్చిన పార్టీ గాల్లో కలిసిపోయింది:-** ఒక్క ఛాన్సంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయి, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయేకు పట్టం కట్టారని మంత్రి సవిత తెలిపారు. గాల్లో వచ్చిన పార్టీ గాల్లో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు. జగన్ సమస్త నిర్ణయాల కారణంగా రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఇరుక్కుపోయిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుడుతున్నారన్నారు.

**కేసుల నుంచి టీడీపీ క్యాడర్ కు విముక్తి:-** గత జగన్ ప్రభుత్వం తప్పుడు కేసులను అనేక మంది టీడీపీ నాయకులపై బనాయించిందని మంత్రి సవిత తెలిపారు. తప్పుడు కేసుల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు విముక్తి కల్పించడానికి సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. తప్పుడు కేసులు బనాయించబడిన వారు తమ పేర్లు ఇస్తే, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతానన్నారు. నీరు-చెట్టు బిల్లులు సైతం త్వరలో మంజూరు చేస్తామని మంత్రి సవిత కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇచ్చారు.

**పట్టణంలో భారీ ర్యాలీ:-** అంతకుముందు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి సవిత నేతృత్వంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అక్కడున్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గంలో ని 5 మండలాల లోని 200 మంది సీనియర్ నాయకులను, కార్యకర్తలను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోల్లకుంట అంజనప్ప , ఐదు మండలాల కన్వీనర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చరిత్రకారుడు మైనా స్వామికి...
# ఉగాది పురస్కారం


**గోరంట్ల మార్చి 29 సూర్య న్యూస్** ప్రముఖ చారిత్రక మరియు పురావస్తు పరిశోధకుడు, రచయిత మైనా స్వామి ని రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారంతో సత్కరించనున్నది.



ఉగాది సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందించిన పలువురు ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం 'కళారత్న', హంస పతకం మరియు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందిస్తున్నది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగే ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం లో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మైనా స్వామి పురస్కారాన్ని అందుకుంటున్నారు. శాసన పరిశోధన, లేపాక్షి వీరభద్రాలయ సముదాయానికి సంబంధించి విశేషంగా పుస్తకాల ముద్రణ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని సాంఘిక సేవా విభాగంలో పురస్కారాన్ని అందిస్తున్నట్టు సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ ఆర్. మల్లికార్జున మైనా స్వామికి నేటి సాయంత్రం తెలిపారు. విజయనగర సామ్రాజ్యంపై విస్తృతంగా పరిశోధన చేస్తున్న మైనా స్వామి గుర్తింపునకు నోచుకోని, అపరి స్మృతంగా ఉన్న నూటికి పైగా శాసనాలను ఆయన బాహ్య ప్రపంచానికి తెలియజేశారు తెలుగు కన్నడ సంస్కృత భాషల్లో శాసనాలను ఆయన పరిష్కరించారు. మైనా స్వామికి పురస్కారం లభించడం పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు రచయితలు పరిశోధకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఎంపీ పార్ధసారథి ఆధ్వర్యంలో ఘనంగా
# టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**పెనుకొండ మార్చి 28 సూర్య న్యూస్** తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం అణగారినవర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా సమాజమే మా





దేవాలయం ప్రజలే మా దేవుళ్లు అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అహర్ని శలు శ్రమిస్తోన్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్ధసారథి, పెనుకొండ పట్టణం, ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసిన తర్వాత మడకసిర రోడ్డులో ఉన్న పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్ధసారథి,అధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జండా ఆవిష్కరణ చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, చౌడప్ప, అంజన్ రెడ్డి, నాగప్ప, ఉగిరప్ప, రామానుజి న రెడ్డి, ఉత్తప్ప, తదితరులను ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హత్య సినిమాపై ఫిర్యాదు చేస్తే వైసీపీ నాయకులకు
# ఉలికిపాటు ఎందుకు : సునీల్ కుమార్ యాదవ్

**పులివెందుల మార్చి29సూర్య న్యూస్:** హత్య సినిమాలో తన తల్లిని తనను అవమానకరంగా చిత్రీకరించారని ఫిర్యాదు చేస్తే వైఎస్ఆర్సీపి నాయకులకు ఉలికిపాటు ఎందుకని వైయస్ వివేకా హత్య కేసులో అనుమానితుడు సునీల్ యాదవ్ అన్నారు. శనివారం పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ పత్తి సినిమాలో నా తల్లిపాత్రను తప్పుగా చిత్రీకరించాలని నా తల్లి నేను వెళ్లి పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదును సీఐ పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేశారని తెలిపారు. హత్య సినిమా పై ఫిర్యాదు చేస్తే వైయస్సార్సీపి నాయకులు ఉలిక్కి పడుతున్నారని పేర్కొన్నారు. నిన్న ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేను కోట్లకు పడగలెత్తానని అన్నారని ఎక్కడ నా వద్ద కోట్లు ఉన్నాయో ఆధారాలతో సహా చూపించాలని నిలదీశారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే సరిపోదని నేను ఇప్పటికీ అద్దె ఇంట్లోనే కాలం గడుపుతున్నానని నా వద్దనున్న




కోట్లు తీసుకొని నాకొక సొంత ఇల్లు నిర్మించి ఇవ్వగలరా అని అన్నారు. ఈ మధ్యకాలంలో హత్య సినిమాపై నేను పెట్టిన కేసు పై సతీష్ రెడ్డి మాట్లాడటం బాగాలేదని తన వద్ద ఆధారాలుంటే నిరూపించి మాట్లాడాలని అన్నారు. ఈ హత్య సినిమాలో తన తల్లిని పూర్తిస్థాయిలో అవమానించారని దాని ఆధారంగానే నేను ఫిర్యాదు చేశానని అన్నారు. ఈ సినిమాలో ఉన్న సారాంశాన్ని కొంతమంది మీడియా గ్రూపుల్లో ప్రచారం చేశారని అన్నారు. ఈ కేసుపై ఆగమేఘాల మీద ఎఫ్ఐఆర్ ఎందుకు కట్టారని లాయర్ ఓబుల్ రెడ్డి సీఐని ప్రశ్నించారని అదేవిధంగా నేను ఈ కేసులో అనుమానితుడిని తప్ప నిందితుడిని కాదని తనను నిందితుడని ప్రచారం చేస్తున్నారని నేను తప్పేమీ చేయలేదని ఒకవేళ తప్పు చేసి ఉంటే న్యాయస్థానం నాకు శిక్ష వేస్తే దాన్ని అంగీకరిస్తానని అన్నారు. వివేకానంద రెడ్డి కేసులో లాయర్ ఓబుల్ రెడ్డి కూడా పూర్తిగా ప్రలోభాలు చేస్తున్నట్లు అనాధికారకంగా ఒప్పుకుంటున్నాడని అన్నారు. ఈ సినిమా వెనుక ఎవరి హస్తము ఉందో న్యాయస్థానమే తెలుస్తుందని అన్నారు. నాకు నా కుటుంబానికి వైఎస్ఆర్సీపి నాయకుల నుండి ప్రాణహాని ఉందని తమకు ఏమైనా జరిగిన వారే బాధ్యులు అవుతారని అన్నారు.

## అగ్నిప్రమాదంలో నష్టపోయిన మిర్చి రైతులకు
# న్యాయం చేయండి

**జిల్లా ఇన్చార్జ్ మంత్రికి వైసీపీ వినతి పత్రం**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి29 సూర్య న్యూస్** ఈ నెల 25న జగ్గయ్యపేట పట్టణంలో తొర్రగుంటపాలెం ఉన్న తిరుమలగిరి కోల్డ్ స్టోరేజ్ జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన




మిర్చి రైతులకు నష్టపరిహారం అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ,జిల్లా ఇంచార్జి మంత్రి వై సత్యకుమార్ యాదవ్ కు వైసీపీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు.శనివారం కొండపల్లి ఖిల్లాలో జిల్లా రివ్యూ మీటింగ్ జరిగింది.ఈ మీటింగ్ లో పాల్గొన్న సత్య కుమార్ యాదవ్ కు స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)కు, జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాకు వినతి పత్రం అందజేశారు. జగ్గయ్యపేట ప్రాంత మిర్చి బాధిత రైతులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,జగ్గయ్యపేట నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్,మాజీ సొసైటీ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాస్ రెడ్డి,మహమ్మద్ హనీఫ్,అమ్మడాల హుస్సేన్, అనీఫ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నష్టపోయిన మిర్చి రైతులకు సరైన న్యాయం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆ వినతి పత్రంలో డిమాండ్ చేసింది.అఖిలపక్ష కమిటీ వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వాడవాడలా తెలుగుదేశం పార్టీ
# ఆవిర్భావ దినోత్సవం

**సీనియర్ కార్యకర్తలను సన్మానించిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం మార్చి 29 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ సీనియర్








కార్యకర్తలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వీరిలో ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన మజ్జి సూరిబాబు గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలందించారని,ముఖ్యంగా వైద్యానికి సంబంధించి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిరక్షణకు పాటుపడ్డారని ఎమ్మెల్యే తెలిపారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డపునేని త్రినాథ్ ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామ సర్పంచ్ గా పని చేసి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు.ఆలమూరు గ్రామంలో పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీకి ఎన్నో సేవలు అందించిన కుడుపూడి చిన్న పాపారావు ఎన్నో సేవలు అందించారన్నారు.రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకున్నారని పార్టీకి సేవలు అందిస్తున్నారని తెలిపారు. పొడగట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మేటి రాఘవులు పార్టీ కార్యక్రమాలలో ముందుండేవారని చెప్పారు.అల్లూరి పెద కృష్ణంరాజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సోదరుడు సత్తిరాజు తో కలిసి పొడగట్లపల్లి గ్రామంలో పార్టీకి అంకితభావంతో పని చేశారుని నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన చురుగ్గా పాల్గొని ఇప్పటికీ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.కొత్తపేట మండలం అవిడి గ్రామానికి చెందిన తోరం త్రిమూర్తులు పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ పార్టీని ముందుండి నడిపించారని పార్టీని పటిష్టం చేయడంలో నాలుగు దశాబ్దాలుగా తన వంతు పాత్ర పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన గొలకోటి సుబ్బారావు ఆది నుంచీ తెలుగుదేశం పార్టీలో చురుకైన నేతగా గుర్తింపు పొందారని కొత్తపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేశారని చెప్పారు.తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన వీరిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

## గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో
# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు మార్చి 29 సూర్య న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించి తెలుగుదేశం పార్టీ నేటికీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంతకల్లు



నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణం 25 వ వార్డు నందు



టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుమ్మనూరు జయరాం మరియు కూటమి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కూడు, గూడు,గుడ్డ అనే నినాదం తో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించడం జరిగింది. ఈ పార్టీ లో ఉండడం నిజంగా తమ అదృష్టంగా భావిస్తున్నాను అని పెత్తందార్లు రాజ్యం ఏలుతున్న సమయంలో అన్న నందమూరి తారక రామారావు టీడీపీ పార్టీ స్థాపించి పేదలకు అండగా నిలిచారాని వారి ఆశయాలని ప్రస్తుతం పెద్దాయన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని అన్నారు.టీడీపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని కచ్చితంగా కష్టపడిన వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రొద్దుటూరు మార్చి 29 సూర్య న్యూస్** సాంఘిక, జానపద, పౌరాణిక, చారిత్రాత్మక పాత్రలెన్నింటినో అవలీలగా పోషించి తెలుగు చలనచిత్రసీమను ఏకఛత్రాధిపత్యంగా ఏలుతూ, తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డగా తనని ఎంతో ఆదరించి, అన్నగా అభిమానించిన తెలుగు ప్రజల కోసం తనవంతు కర్తవ్యంగా కొంతైనా సేవ చేయాలనే సదుద్దేశ్యంతో నిజమైన పేదవారికి సంక్షేమఫలాలు అందిచాలని కూడు,గూడు, గుడ్డ నినాదంతో ఎన్టీ రామారావు 29-03-1982 న తెలుగుదేశం పార్టీ ని స్థాపించి రాష్ట్ర, దేశ రాజకీయాల్లో పెను సంచలనాలు సృష్టించిన ఈ శుభదినాన్ని పురష్కరించుకుని శనివారం స్థానిక పొట్టిపాడు కూడలి నందు వున్న ఆయన విగ్రహానికి



పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షులు సిజె.వెంకటసుబ్బయ్య, కార్యదర్శులు జిఎస్.చాంద్ బాష, తాటి సుధాకర్ యాదవ్, కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, జిల్లా బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్యసాయి సుబ్బరాజు, సీనియర్ నందమూరి అభిమానులు తోట చంద్రశేఖర్, శ్రీనివాసులరెడ్డి, జిలాన్ బాష లతో పాటు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ...
# అక్రిడేషన్ కార్డు కల్పించాలి

**:జాబ్ మండల అధ్యక్షుడు రంగముని**

**పెద్దకడబూరు మార్చి 29 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ గీత





ప్రియదర్శినికి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది . రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదని హౌసింగ్ స్కీమ్ తీసుకో రాకపోవడం చాలా దురదృష్టకరమని పలుమార్లు అక్రిడేషన్ కాలపరిమితి పెంచుతూ కొత్తవి ఇవ్వకుండా, వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది దీనిపై జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిలుపులో భాగంగా రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ త్వరగా అక్రిడేషన్ ఇవ్వాలని అలాగే అర్హులు అయిన వారికి ఇండ్లు ,ఇంటి పట్టాలు ,కేటాయించాలని కోరారు . అనంతరం జాబ్ మండల అధ్యక్షుడు రంగముని కార్యదర్శి బజారి జిల్లా కార్యవర్గ సభ్యులు గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు వారాధిగా పనిచేస్తున్న విలేకరులను రాష్ట్ర ప్రభుత్వం గురించి వెంటనే అక్రిడేషన్ కార్డు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చేయలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈడిగ తిక్కన్న , జాప్ నాయకులు రామకృష్ణ, రిషి, బజారి, రంగముని, గణేష్, శివ, సుసింద్ర , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేర్లతో కాలనీలు పెట్టుకుంటే సరిపోదు ప్రజలకు
# వసతులు కూడా కల్పించాలి:సి.పి.ఎం

**డోన్ మార్చి 29 సూర్య న్యూస్** పట్టణంలోని పలు కాలనీలకు రాజకీయ నాయకుల పేర్లు పెట్టుకున్నారు కానీ ఆ కాలనీలలో వసతులు మాత్రం ప్రజలకు అందుబాటులో లేవని



తక్షణం కూటమి ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్పందించి ప్రజలకు వసతులను కల్పించాలని సిపిఎం నాయకులు నక్కీ శ్రీకాంత్, కోయిలకొండ నాగరాజులు నిరసన వ్యక్తం చేసి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణంలోని పలు కాలనీలలో ప్రజలకు వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని తక్షణం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ లు స్పందించి సకాలంలో ప్రజలకు అన్ని వసతులను కల్పించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్కీ హరి,భాస్కర్ రెడ్డి,హరి,రామాంజనేయులు, ఇతర సిపియం నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన వారికి...
# పదవులు ఇవ్వాలి

**ఆలూరు మార్చి 29 సూర్య న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు నామిటేటెడ్ పదవులు ఇవ్వాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లం శ్రీనివాస్ యాదవ్ ను విజయవాడ పార్టీ కార్యాలయం లో కొమ్ము రాజు, బెట్టింగ్ రాజు శనివారం రోజు కలసి వినతిపత్రం



అందించారు పార్టీ కోసం పని చేసిన కార్యకర్తల కోసం ఆలూరు నియోజకవర్గంలో త్వరలో పర్యటించి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని కొమ్ము రాజు ఫోన్ ద్వారా సూర్య వెలుగు పత్రిక విలేకరి కి తెలిపారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ...
# ఆవిర్భావ దినోత్సవం

**చౌడేపల్లి మార్చ్ 29 సూర్య న్యూస్** మండల కేంద్రం లో తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథి గా మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డీ హాజరైనారు. బస్టాండ్ లో గల జెండా దిమ్మే దగ్గర జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా అయన




మాట్లాడుతూ పార్టీ నిర్మానం గురించి చెప్తూ, నందమూరి తారక రామారావు ను స్మరించుకుంటూ. అయన ఆశయాలకోసం పనిచేయాలని, అయన ఆశయాలను మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అయన అడుగు జాడల్లో నడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో చౌడేపల్లి మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై విద్యార్థులకు...
# అవగాహన ఎంతో ముఖ్యం

**సీఐ ఇంతియాజ్ భాష**

**డోన్ మార్చి 29 సూర్య న్యూస్** డోన్ పట్టణంలో కర్నూల్ రేంజి డిఐజి ఐపీఎస్ అధికారి కోయ ప్రవీణ్,నంద్యాల జిల్లా ఎస్పీ ఐపీఎస్ అధికారి ఆదిత్య రానా డోంట్ డి.ఎస్.పి శ్రీనివాస్ ల సూచనల మేరకు డోన్ పట్టణంలోని సాయి శ్రీ డిగ్రీ కాలేజీ నందు విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐ ఇంతియాజ్ భాషా,ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి లు తెలిపారు. వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎక్కడైనా



ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తప్పక ధరించాలని హెల్మెట్ యొక్క అవశ్యకత గురించి,ట్రాఫిక్ రూల్స్,డ్రంక్ అండ్ డ్రైవ్,అతివేగం బైక్ పై వెళుతున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ పోలీసులు, విద్యార్థులు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తెలుగు జాతీ విలువలను దేశమంతట చాటిన ఘనత టీడీపీదే

### టీడీపీ చిప్పగిరి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలి,మాజీ జడ్పీటీసీ ఏరూరు మీనాక్షి నాయుడు

**చిప్పగిరి మార్చి 29 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన చిప్పగిరిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా టీడీపీ మండల కన్వీనర్ లాయర్ షేక్షావలి,మాజీ జడ్పీటీసీ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం చిప్పగిరిలో బస్టాండ్ ఆవరణంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు కలిసి అంబేద్కర్ విగ్రహానికి, టిడిపి పార్టీ ఆవిర్భావనేత ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం నాయకులందరూ కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో జై తెలుగుదేశం పార్టీ,జోహార్ ఎన్టీఆర్ , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరికి తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే తెలుగుజాతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు జాతీ యొక్క కీర్తిని చాటిన నాయకుడు దివంగత నేత ఎన్టీఆర్ అని కొనియాడారు.కుల,మత





ప్రాంతీయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ రూపు దిద్దారని కొనియాడారు. తెలుగుదేశం పాలనలోనే అణగారిన వర్గాలకు,కులాలకు, రాజకీయంగా,సామాజికంగా గుర్తింపు లభించిందయన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదిస్తూ,పేదల జీవితాలకు పెన్నిధిగా అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా, బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చారని కొనియాడారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రజిని, మాజీ ఎంపిటిసి వెంకటేష్, సాగునీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, కుందనగుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం, దేగులు హాల్ మాజీ సర్పంచ్ చిన్న పోతన్న,నాయకులు భోగేష్ స్వామి, జనార్దన్ స్వామి, పోతురాజు రాముడు, బంటనహాల్ సురేష్, పులికొండ, బీసీ కార్పొరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి యాదవ్, చంద్ర, సన్నప్ప, కరి గోవిందు, నాగరాజు, నరసింహులు, అమరేష్, సంఘాలు భాస్కర్,జనసేన మండల కన్వీనర్ చిరంజీవి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 30 మార్చి, 2025

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భార్యాభర్తలను...
# ఆసుపత్రికి తరలించిన ఎన్‌హెచ్ఆర్‌సిసిఎఫ్

**చౌడేపల్లి మార్చి 29 సూర్య న్యూస్:** గంగవరం మండలంవేమనపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు పలమనేరు నుండి మారేడుపల్లి మీదుగా శనివారం సాయంత్రం తమ



గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో ఎదురుగా రాంగ్ రూట్లో వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి కింద పడి గాయాల పాలయ్యారు. ఈ ప్రమాదంలో మునెప్ప60 చెయ్యి విరగగా మొగిలమ్మకు 58 స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ చైర్మన్ మాదేశ్ తన సిబ్బంది శివశంకర్ కారులో వస్తుండగా ప్రమాదాన్ని గుర్తించి తన వాహనంలో గాయపడ్డ క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. మానవత్వంతో వెంటనే స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో
# అన్నదాన కార్యక్రమం


**ధర్మవరం మార్చి 29 సూర్య న్యూస్ :** పట్టణంలోని రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు సహకారంతో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ





యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు తాతయ్య మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు సహకారంతో సహకారంతో అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సురేషు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు ఆదిశేషులు, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలను కున్నవాళ్లు9391553146,9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు. సురేష్,ఆదిశేషులు, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాతృ వియోగంతో బాధపడుతున్న వై వి సుబ్బారెడ్డిని
# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల



**ఆత్రేయపురం మార్చి 29 సూర్య న్యూస్:** వై వి సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. మాతృ వియోగంతో బాధపడుతున్న రాజ్యసభ సభ్యులు, తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని ఒంగోలు లోని ఆయన స్వగృహం వద్ద శనివారం మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య నాని, కొత్తపేట నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగిరెడ్డి ఉన్నారు.

## పులివెందులలో తెలుగుదేశం పార్టీ
# 43వ ఆవిర్భావ దినోత్సవం



**పులివెందుల మార్చి 29సూర్య న్యూస్:** పులివెందుల లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ముందుగా పార్టీ జెండాను పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి ఆవిష్కరించారు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు వెంకట్ రామిరెడ్డి, సంజీవరెడ్డి, విశ్వనాథ రెడ్డి అమర్ యాదవ్, అభిలాష్ ,మరి కొంతమంది తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## జింకా కు రాష్ట్రస్థాయి...
# ఉగాది పురస్కారం

**ప్రొద్దుటూరు మార్చి 29 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధాన చేసే రాష్ట్రస్థాయి 2025 ఉగాది పురస్కారాలకు కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన



కార్యదర్శి, జింకా సుబ్రమణ్యం ఎంపిక య్యారు .గత నాలు గున్నర దశాబ్దాలుగా అక్షర సేవ చేస్తున్న జింకా సుబ్రహ్మణ్యం కడప జిల్లా కార్యదర్శిగా పుట్టపర్తి సాహిత్య పీఠం కార్యదర్శిగా సాహిత్య కళాభారతి, కళాసాహితి మొదలగు సంస్థల ద్వారా వందల సంఖ్యలో సాహితీ సభలను నిర్వహించారు. పలువురు ప్రసిద్ధ అవధానుల అవధానాలలో పుచ్చకులుగా పాల్గొన్నారు 100కు పైగా ఆకాశవాణిలో ప్రసంగాలుకవితలు సాహిత్య కార్యక్రమాలు ఇచ్చారు. ప్రొద్దుటూరులో సరస్వతి పుత్ర పుట్టపర్తి నారాయణాచార్యుల విగ్రహాన్ని తెలుగు తల్లి విగ్రహాన్ని నిలబెల్పడమే గాక పుట్టపర్తి వారి పేరుతో గ్రంథాలయాన్ని కూడా నెలకొల్పారు . పలువురు కవులను ప్రోత్సహిస్తూ ఇటీవల వైయస్సారు కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శిగా మహాసభలను విజయవంతంగా నిర్వహించారు .ఆయనకు పురస్కారం రావడంపట్ల సాహిత్య మిత్రుడు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో
# ముందస్తు ఉగాది సంబరాలు

**రామాపురం మార్చి 29 సూర్య న్యూస్:** రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ముందస్తు శ్రీ విశ్వాసునామ ఉగాది పండుగ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ తెలుగు భాష ఉపాధ్యాయుడు శ్రీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉగాది పండుగ విశిష్టత గురించి మాట్లాడుతూ, యుగం ఆరంభమైన రోజు ఉగాది అని, పురాణాలలో ధర్మరాజు, శ్రీరామచంద్రుడు ఉగాది పర్వదినం రోజున పట్టాభిషేకం పొందారని, అప్పటినుండే ఈ ఉగాది పండుగకు విశిష్టత కలిగి ఉందని తెలిపారు. అచ్చ తెలుగు సంస్కృతిని అనుసరించి మరియు ఖగోళ స్థితిగతులను బట్టి వసంత ఋతువులో ఉగాదిని నూతన సంవత్సరంగా జరుపుకోవడం శాస్త్రీయమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన తెలుగు పద్యాలను పాడి, సులభమైన రీతిలో భావాలను తెలియజేశారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్




డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ, సరికొత్త జీవితానికి నాంది ఉగాది అని, ఋతు-మాస పక్షాలకు సంబంధించిన పండుగగా దీనిని గుర్తించి జరుపుకోవాలని తెలిపారు. ఉగాది పండుగ రోజున ఆరు రుచులతో చేసే ఉగాది పచ్చడి దివ్య ఔషధమని, కాలగమనంలో ఎన్ని మార్పులు వచ్చినా, జీవితం ఎంత బిజీ అయినా, ఈ అచ్చ తెలుగు పండుగను జరుపుకోవడం మనందరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగ వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రామచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం



కొవ్వూరు మార్చి 29 సూర్య న్యూస్ : మండలంలో ఉన్న చిడిపి గ్రామంలో శనివారం నాడు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా టిడిపి సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహనికి పూలదండలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు, వైస్ సర్పంచ్ మిద్దె గణేష్ , మాజీ వైస్ సర్పంచ్ కవల శీనుబాబు , వార్డు సభ్యులు అనపర్తి బాబి , చాపర్ల శ్రీనివాస్ , మాసబత్తుల రామకృష్ణ, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు .

## మహానంది క్షేత్రంలో వేలం పాటలలో
# గిరిజన యువకునికి అన్యాయం

**వేలంపాటలో ఇరువురి మధ్యన ఘర్షణ**

**మహానంది మార్చి 30 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం జరిగిన బహిరంగ వేలం పాటలలో గిరిజనులకు కేటాయించిన దుకాణం నకు మద్దతు



పలికినందుకు వీరంగం. వివరాల్లోకి వెళితే మహానంది పుణ్యక్షేత్రం లో వేలం పాటలలో ఒక వ్యాపారి కుయుక్తులతో నిరుపేదలకు అన్యాయం జరిగింది. తోపుడుబండ్లకు, దుకాణాలకు జరిగిన బహిరంగ వేలాలలో కొంత అమౌంట్ పెంచి ఎవరి స్థలాలకు వారే తీసుకొని నిర్ణయించుకోవడం జరిగింది. ఈ తరుణంలో అన్ని సజావుగా జరుగుతుండగా ఒక గిరిజన యువకుని స్థలంషాప్ నంబర్ 43 విషయమై లోకల్ నాయకులు పోటీకి రాగా అక్కడ ఒకేసారి తోపులాట జరిగింది. గిరిజన యువకు నికి సపోర్ట్ పోయినందుకు గ్రామ నాయకులు ముకుమ్మడిగా దాడికి దిగడం జరిగింది. ఈ విషయంలో గిరిజన యువకునికి న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అక్కడే ఉన్న పోలీసులు గొడవ జరగకుండా సర్దుమనించారు.

## ధర్మవరం 26వ వార్డులో..
# టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**ధర్మవరం మార్చి 29 సూర్య న్యూస్ :** పట్టణంలో తెలుగుదేశం 26 వ వార్డు. సీనియర్ నాయకులు,టైలర్ గోపాల్, ఇంటి వద్ద శనివారం ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ



దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరామ్ ఆదేశాలు మరియు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీ కే పార్థసారధి ఆదేశాల మేరకు తెలుగుదేశం జెండాను ఎగురవేసి దివంగత నేత ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జై తెలుగుదేశం జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణం సందర్భంగా 26 వార్డులో ఘనంగా ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టైలర్ గోపాల్, చీమల నాగరాజు, ఉపెంద్ర , న్.నరసింహులు, మరస హరి, రసీద్, షఫీ, నగంజి, చంద్రాయుడు, రామకృష్ణ, నాగేంద్ర, అఖిల, అరుణ శ్రీ, బాలకృష్ణ, అది, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని తరలిస్తున్న...
# ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**మణుగూరు మార్చి 29 సూర్య న్యూస్:** నిషేధిత గంజాయిని ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మణుగూరు పోలీసులు అరెస్టు చేసినట్లు శనివారం ప్రకటన లో తెలిపారు. మణుగూరు సిఐ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం మణుగూరు ఇంచార్జ్ ఎస్సై రాజ్ కుమార్, సిబ్బంది, పుల్లందాస్, సత్యనారాయణ, రవీందర్, ప్రవీణ్ హనుమాన్ టెంపుల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై



అశ్వాపురం నుండి మణుగూరు వైపుగా నిషేధిత గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. నిందితుల నుండి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు ఇద్దరు సీలేరు వద్దనున్న నాగులూరు ప్రాంతం నుండి త్రిమూర్తులు అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో స్టూడెంట్ కు, ఇతర వ్యక్తులకు విక్రయించేందుకు భద్రాచలం మణుగూరు, వరంగల్ మీదుగా వెళుతుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితులు భీమిశెట్టి మహేష్, నేరేడుచర్ల సూర్యాపేట, షేక్ ఉమర్, ఘట్కేసర్ హైదరాబాద్ చెందిన వారని తెలిపారు. త్రిమూర్తులు, నాగలూరు, సీలేరు ప్రాంతానికి చెందిన వ్యక్తి ప్రస్తుతం పరార్ లో ఉన్నాడన్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు లక్ష ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ సతీష్ కుమార్ తెలిపారు.

# చర్లలో ఘనంగా టిడీపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దేశమంతటా తెలుగుజాతి విలువలను చాటిన ఘనత టిడిపి దే**

**టిడిపి జిల్లా నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు**

**చర్ల మార్చి 29 సూర్య న్యూస్:** చర్లలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా టిడీపి జిల్లా నాయకుడు,రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు




ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి రామాంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కాకర్ల సుందరంలు టిడిపి పార్టీ ఆవిర్భావ నేత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి చేతుల మీదుగా పార్టీ జెండ ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంతో జై తెలుగుదేశం , జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా నాయకులు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .దేశంలోనే తెలుగు జాతి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించిన తెలుగుజాతి యొక్క కీర్తిని చాటి చెప్పిన నాయకుడు దివంగత నేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు నినాదనంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ అని , పేదవాడి కష్టంలో నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. తెలుగుజాతి సంక్షోభంలో వున్న ప్రతిసారి వారికి వెలుగునిచ్చేది తెలుగుదేశం పార్టీఏ అని గుర్తుచేశారు. రెండూ రుపాయలకు కిలో బియ్యం అందించిన ఘనత టీడీపీ పార్టీకి చెందుతుంది అని, రానున్న ఆ స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో పోటీచేసి తద్వారా పార్టీ తెలంగాణాలో కూడా సత్తా చాటుతం అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఎడ్ల సత్తిబాబు, నల్లూరు మురళీ ,ఏడారి సత్యనారాణయన ,రేగల్ల సుధాకర్, చిన్నబాబు, చంటి, బేత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రెటరీ జహీర్ అవినీతి చిట్టా విప్పిన వైసిపి నాయకులు

**ఎన్నడూ చూడని ప్రభుత్వ వాహనాలకు వేళల్లో ఖర్చు ....కనపడని పారిశుద్ధ్యం కానీ బిల్లులు మాత్రం రైట్ రైట్ ...మండలంలో అవినీతి అధికారిపై చర్యలు తీసుకోండి**

**ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న అధికారిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం...బోగోలు మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు**

**నెల్లూరు బ్యూరో మార్చి 29 సూర్య న్యూస్ :** బోగోలు మండలంలో అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలంటూ బోగోలు మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు శనివారం పత్రిక విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కె పంచాయతీలో ఎటువంటి పనులు జరగకపోయినా బిల్లులు మాత్రం రైట్ రైట్ అంటూ వేల రూపాయలు తన జమ అయినా తరుణం వెలుగు చూసిందన్నారు.. ప్రభుత్వ వాహనాలు పేరు పై వేల రూపాయలు వసూలు చేశారన్నారు.. గ్రామ సభలు నిర్వహించేందుకు మరియు దండోరా, సానిటేషన్, ఫినాయిల్,తదితర సామానుకు గాను పంచాయతీ సెక్రటరీ అక్రమ బిల్లులు పెట్టి వేల రూపాయలు తమ కింద పని చేసే ఉద్యోగుల అకౌంట్లో నగదు జమ అయినట్లు ఆధారాలతో సహా పత్రికా సమావేశం నిర్వహించారు.. అయితే ఇట్లాంటి అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు అందిస్తామన్నారు.... ఎక్కడ జరగని వర్కులకు ఎక్కడా జరగని శానిటైజేషన్ కు ఎక్కడా చల్లని బ్లీచింగ్ కు వేల




రూపాయలు డబ్బులు ఎలా అకౌంట్లో జమ అయ్యాయని ప్రశ్నించారు. తన తండ్రి,తమ్ముడు కి సంబంధించి డెత్ సర్టిఫికెట్ కావాలని అడగక తననే స్వయంగా డబ్బులు అడిగినట్లు ఆరోపణ చేశారు.. ఏ పని చేయాలన్నా పంచాయతీలో పదివేలు లేనిదే ఫైలు పై సంతకం పెట్టడని చెప్పారు... మండలంలో ఇలాంటి అవినీతి తిమింగలం నూ ఇలాగే కొనసాగిస్తే రానున్న రోజుల్లో ప్రభుత్వ సంపదను కొల్లగొట్టే అవకాశాలు ఉన్నాయ న్నారు... వెంటనే పంచాయతీ సెక్రెటరీ జహీర్ నూ ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అయన వెంట బోగోలు పంచాయతీ పాలకవర్గ సభ్యులు సూరపనేని శ్రీనివాసులు,ఎస్ కే నవాజ్, గుత్తి సుధాకర్, రాజశేఖర్, గంగపట్ల సనమ్మ, గణాది హేమలత, మాజీ సర్పంచ్ పర్రి అంకులయ్య, కళ్యాణ్ కుమార్, సుందర్ రాజు, సల్మాన్ రాజు దాసరి సురేష్, గోపిశెట్టి వెంకయ్య , తోటపల్లి సాగర్, మిట్ట పిచ్చయ్య, నాయబరసూల్, కుందుర్తి శ్రీనివాసులు తూపిరి ప్రవీణ్ కుమార్ బంకా కమల్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఆరుగురు విద్యార్థుల జాడను 24 గంటల్లోనే

# గుర్తించిన పోలీసులు

**తల్లిదండ్రులు కళ్ళల్లో సంతోషం**

**ఆలమూరు మార్చి 29 సూర్య న్యూస్:** ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థుల జాడను పోలీసులు 24 గంటలు గడవకుండానే తెలుసుకున్నారు. ఆలమూరు ఖండ్రిగ



పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24వ తేదీన తల్లిదండ్రులు మందలించారని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయారు. అయితే వారు రోజులు గడుస్తున్న ఇంటికి తిరిగి రాకపోవడంతో, చుట్టుపక్కల బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఐదు రోజులైనా వారి ఆచూకీ ఎక్కడా దొరకకపోవడంతో తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.అదృశ్యమైన వారిలో ఇద్దరు బాలికలు,నలుగురు బాలురులు కాగా ఎనిమిదవ తరగతి చదువుచున్న కొమరగిరి కరుణ(14),గంధం సత్యనారాయణ (13),ఏడవ తరగతిచదువుచున్నమర్రిసంతోష్(14),కొమరగిరి మాధురి(12),ఆరవ తరగతి చదువుచున్న కొమరిగి పృద్వీవర్మ(12),కొమరగిరి పండు(12)లు ఉన్నారు.ఒకేసారి ఆరుగురు విద్యార్థులు అదృశ్యం కావడం సంచలనం సృష్టించింది. దీంతో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై అశోక్ గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం పి.గన్నవరంలో విద్యార్థుల ఆచూకీ లభ్యం కావడంతో సిఐ విద్యాసాగర్ బృందం బాలలను గుర్తించి అమలాపురం ఎస్పీ కార్యాలయానికి తరలించారు. ఎస్పీ కార్యాలయం వద్ద సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి పోలీసులు తల్లిదండ్రులకు విద్యార్థులను అప్పగించారు. విద్యార్థుల జాడ కనుక్కోవడానికి కృషి చేసిన మీడియాకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

### బయ్యారంలో నూతన ట్రాన్స్ఫార్మర్లకు

# ఎమ్మెల్యే ప్రారంభోత్సవం

**మహబూబాబాద్ మార్చి 29 సూర్య న్యూస్:** మండలంలో వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ,కరెంటు కష్టాలు స్తానికులకు లేకుండా విద్యుత్ ఎస్సీ





జే.నరేష్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని మాట్లాడుతూ రైతులకు,గృహ వినియోగదారులకు ఎటువంటి విద్యుత్ అసౌకర్యం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మండలంలో వినియోగదారులు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ విద్యుత్ అధికారులను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. మండలంలో మునుపెన్నడు లేని విధంగా అన్ని కాలనీలకు త్రీఫేస్ కరెంటు విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా విద్యుత్ సిబ్బంది మరమ్మత్తులు పనులుచేయటంపై ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.కట్టుగూడెం,బయ్యారంలో గాంధి సెంటర్,జగ్గు తండ పరిసర ప్రాంతాలలో నూతనంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అమర్చి వాటికి ప్రారంభోత్సవం కావించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ డిఈ విజయ్ కుమార్, ఏడిఈ రమేష్,ఏఈ సుమన్,విద్యుత్ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

# ఎమ్మెల్యే పాయం

**మణుగూరు మార్చి 29 సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాంబాయిగూడెం నుండి పగిడేరు వెళ్ళే మార్గమధ్యలో గల పేరంటాల చెరువు బ్రిడ్జి నిర్మాణానికి పినపాక



నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం భూమి పూజ చేశారు. గత ఏడాది కురిసిన వర్షాలకు బ్రిడ్జి కొట్టుకుపోవడంతో చెరువు నీళ్లు దిగువ ప్రాంతానికి వృధాగా పోతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే కు విన్నవించారు. దీనితో సంబంధించిన అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో రూ.1.93 లక్షల నిధులు మంజూరు చేయించి త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు పిరినాకి నవీన్, ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, ఏపీఓ కె వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

# మంత్రి టీజీ భరత్

**కర్నూలు మార్చి 29 సూర్య న్యూస్ :** రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు



తెలిపారు.తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.. ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలన్నారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని మంత్రి ఆకాంక్షించారు.అలాగే మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ పండుగ అని, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరుల కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరుల కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని, ముస్లిం సోదర, సోదరమణులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని మంత్రి పేర్కొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

## దగదర్తి మండలంలో 120 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం







**కావలి మార్చి 29 సూర్య న్యూస్** దగదర్తి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవ మరియు శంకుస్థాపన కార్యక్రమాలు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నిర్వహించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కాట్రాయపాడు గ్రామపంచాయతీలో రూ.24 లక్షలు వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, బాడుగుడి పాడు గ్రామపంచాయతీలో రూ. 11 లక్షల 20 వేల వ్యయతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం బిల్డింగ్ కు ప్రారంభోత్సవం కార్యక్రమం చేశారు. అలాగే మనుబోలుపాడు గ్రామపంచాయతీలో రూ. 24 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, మారెళ్ళపాడు గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, దుండిగం గ్రామపంచాయతీలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, ఐతంపాడు పాతురులో రూ.5లక్షలు, ఐతంపాడు కొత్తూరులో రూ. 13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రంగసముద్రం గ్రామపంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, సిద్ధారెడ్డి పాలెంలో గ్రామ పంచాయతీలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, తిమ్మారెడ్డి పాలెం గ్రామ పంచాయతీలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. చెన్నూరు గ్రామపంచాయతీ లోని చెరువును గ్రామ కొలనుగా సుందరీకరణ చేయుటకు రూ.కోటి 75 లక్షల పనికి శంకుస్థాపన చేశారు. కట్టుబడిపాలెం గ్రామ పంచాయతీలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, చెన్నూరులో రూ.17.5 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ కు, రూ. 15.74 లక్షల వ్యయంతో నిర్మించిన పాల సీతలీకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు సుభిక్షంగా ఉండాలని గ్రామాల్లో అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. వ్యాపారాలన్నీ దూరంగా పెట్టి సేవ చేయడానికి వచ్చాను అని తెలిపారు. మనకు నీరు సమృద్ధిగా రావడం కోసం ఆయకట్టు స్థిరీకరణ పై అసెంబ్లీలో మాట్లాడటం జరిగిందని తెలిపారు. డిఆర్, డియం ఛానల్ పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా, రెండు పంటలు పండించుకుంటూ సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మిస్తామని, సిసి రోడ్లు పూర్తయిన గ్రామాల్లో డ్రైనేజీలను నిర్మిస్తామని తెలిపారు. ఇల్లు లేని పేదలు కాలనీల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి కాలనీ ఇచ్చి తీరుతామని తెలిపారు. పెన్షన్ రాని వారికి త్వరలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు మే నెలలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు చేపడుతున్నామని తెలిపారు.

### ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ...

# ఆవిర్భావ దినోత్సవం

**ఆత్రేయపురం మార్చి 29 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా





నిర్వహించారు. ర్యాలీ గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మెర్ల నాగయ్య అధ్యక్షులు నిర్వహించగా, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మద్దూరు సుబ్బారావు, పెండం వెంకన్న, ఇందుగుల సత్యనారాయణ, పెద్దకాపు, గోపి, గూడపాటి శ్రీనివాస్, సత్తిబాబు, రమేష్, పుల్లయ్య, పాల్గొన్నారు. అలాగే అంకంపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డెల్టా నీటి ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ ఎలా ప్రారంభించారు. అన్న విధానాలపై మాట్లాడారు. పార్టీ జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావును స్మరిస్తూ ఆయన సేవలను కొనియాడారు.రామారావు ముఖ్యమంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని ప్రజల ముందుకు వచ్చి ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చారని చెప్పారు.తరువాత నారా చంద్రబాబునాయుడు పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు.జాతీయ ప్రధాన కార్యదర్శిగా పగ్గాలు చేపట్టిన నారా లోకేష్ పార్టీ కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యకర్తలను కాపాడుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోరుకొండ ఎక్సైజ్ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు

**హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అదే స్టేషన్ కి ఎస్ ఐ గా ప్రమోషన్**



**అభినందించిన స్టేషన్ సిబ్బంది**


**తూర్పుగోదావరి /కోరుకొండ మార్చి 28 సూర్య న్యూస్:** కోరుకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఎస్సైగా ఎం శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా కోరుకొండ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించానని మరల అదే స్టేషన్ కి ఎస్సైగా ప్రమోషన్ వచ్చిందని అన్నారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాస బాలాజీ పూలగుచ్ఛం తో అభినందించారు. అలాగే ఎస్సై ఎం శ్రీనివాసరావు స్టేషన్ సర్కిల్ పరిధిలో నాటు సారా తయారీ అమ్మకాలను, బెల్ట్ షాపుల పై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైకు సర్కిల్ అధికారులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

### టెన్షన్ లేకుండా పది పరీక్షలు

# బాగా వ్రాయాలి

**సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్**

**మణుగూరు మార్చి 29 సూర్య న్యూస్:** ఎటువంటి టెన్షన్ లేకుండా పది పరీక్షలను బాగా రాయాలని,100% ఫలితాలు సాధించి సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని






సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ విద్యార్థులకు సూచించారు. శనివారం సింగరేణి ఉన్నత పాఠశాల పివి కాలనీ మణుగూరులో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, ఎద్యుకేషన్ సొసైటీ జిఎం గుండా శ్రీనివాస్ ఫోన్ ద్వారా ఆశీస్సులు అందించారు. ప్రతి ఒక్కరూ సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని, పాలిసెట్ కు అప్లై చేసి ఎంట్రన్స్ రాయాలని విద్యార్థులకు సూచించారు. సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్నారని సార్ ని అందరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులను పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కు మంచిగా ప్రిపేర్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ సునీల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో దర్యాప్తు వివరములు మీడియాకు

## వెల్లడించిన ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 29సూర్య న్యూస్:** పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి సంబంధించి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని బెదిరించిన సాక్ష్యాలు, వీడియోలు ఎవరి వద్దనైనా, ఎటువంటి ఆధారాలు ఉన్నా సిట్ ఇంచార్జ్ దేవ కుమార్,




కొవ్వూరు డి.ఎస్.పి (%ూ౦%-9440796620) వారికి సమర్పించగలరు ఈ కేసులో దర్యాప్తు పురోగతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.ఈ కేసు దర్యాప్తుకు సంబంధించి ఎటువంటి వదంతులు, అవాస్తవాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయరాదు తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చ కొడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మీడియా సమావేశంలో తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఘనంగా నిర్వహించిన మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు

**యాడికి మార్చి 29 సూర్య న్యూస్** మండల కేంద్రమైన యాడికిలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అంటే 1983 జనవరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అద్భుతమైన విజయంతో ఎవరు చెరుపలేని రికార్డును సృష్టించిందని ఎన్టీఆర్ నాయకత్వంలో 294 సీట్లలో 202 గెలుచుకుంది అని ఈ విజయం భారత రాజకీయాల్లోనే పెను సంచలనం సృష్టించిందని స్వతంత్ర భారత చరిత్రలో తొలగించిన ముఖ్యమంత్రి తిరిగి సీ.ఎం. కావడం ఎన్టీఆర్






ఒక్కరికే సాధ్యమైందని 1984 ఆగస్టులో సంక్షోభంలో పదవిని కోల్పోయిన ఆయన తిరిగి నెల రోజులకే సి.ఎం.గా ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. సుదీర్ఘ కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ పుట్టిందని పార్టీ ఆవిర్భావం తర్వాత పదిసార్లు ఎన్నికలు జరగగా 6 సార్లు అధికారంలో నాలుగు సార్లు ప్రతిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఉందని అనేక సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ పాలనలో రెండు రూపాయలకే కిలో బియ్యం, జనత వస్త్రాలు, పేదలకు పక్కా ఇండ్లు, మహిళలకు ఆస్తి హక్కు, మునసబ్, పటేల్, పట్వారి వ్యవస్థలు రద్దు చేయడం. సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు. అని వృద్ధులు, వితంతువులకు, వికలాంగులకు, పింఛన్లు తొలిసారిగా ప్రారంభించింది తెలుగుదేశం పార్టీ అని ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20%, మహిళలకు 9% రిజర్వేషన్లు, విద్యా ,ఉద్యోగాలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించిన ఘనత టి.డి.పి. సొంతమని మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేకంగా మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన టి.డి.పి. పార్టీది అని 1985 నా మైనార్టీ కార్పొరేషన్ స్థాపించారని మండల కన్వీనర్ రుద్రమ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 30 మార్చి, 2025

### జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

# జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మార్చి 29 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు



తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని,అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు..క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరింప చేసిన రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు..అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### నియోజకవర్గ ప్రజలకు ఉగాది,

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**మదనపల్లి మార్చి 29 సూర్య న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ నూతన తెలుగు సంవత్సరాది




విశ్వావసు నామ సంవత్సర ఉగాది తో పాటు ముస్లిం సోదరుకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందు, ముస్లిం లు కుల మతాలకు అతీతంగా మతసామరస్యం, సోదర భావం తో నేడు, రేపు జరిగే ఉగాది, రంజాన్ పండుగ లను జరుపు కోవాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజల కొత్త సంవత్సరం ఉగాది పండుగతో ఆరంభమవుతోందని ఈ ఉగాది విశ్వావసు నామ సంవత్సరం అని, అధిపతి రవి అంటే సూర్యుడు అని రవి కిరణాలు ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షించారు. ఈ కొత్త సంవత్సరం కొత్తదనాన్ని, నూతనో త్సాహాన్ని తీసుకువచ్చే ఈ పండుగ అని ప్రతిఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు.తీపి, చేదు, కష్టాలు, సుఖాలు కలిస్తేనే జీవితం అనే నిజాన్ని ఉగాది పండుగ నొక్కి చెబుతుందన్నారు. అలాగె రంజాన్ మాసం లో నెల రోజులు పాటు కఠిన నియమాలతో ఉపవాస దీక్ష లు అచరించి జరుపుకొనే పండుగ రంజాన్ అని గుర్తు చేశారు. ఏ పండుగైన బంధువులు, మిత్రులు సంతోషంగా జరుపు కోవడం మదనపల్లె ప్రజల ఐక్యతకు నిదర్శనం అన్నారు. ప్రజలందరికి సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి కలగాలని మనస్పూర్తిగా కోరుతూ సంతోషం గా పండుగలు జరుపు కోవాలని ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు.

### శ్రీ విశ్వావసు నామ తెలుగు ఉగాది పండుగ సందర్భంగా

# నవ్య శుభాకాంక్షలు

**విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునిగోటి శ్రీనివాస శర్మ**

**మదనపల్లి మార్చి 29 సూర్య న్యూస్ :** ఉగాది తెలుగు ప్రజల తొలి పండుగ. కొత్త సంవత్సర వేడుక. ఉగాది పండుగంటే తెల్లని మల్లెలు, పుల్లని మామిళ్ళూ, తియ్యని చెరకులు, లేత






మామిడి చిగుళ్ళు, చేదుపూతల వేపపువ్వులు, కవి సమ్మేళనాలు, పండితుల పంచాంగ పఠణ శ్రవణాలు, చిగుళ్ళు తిన్న కోకిలల కిలకిలారావాలు, షడ్రషోపేతమైన బొబ్బట్లు, పులిహోరా, పాయసము, వడలు మొదలుగునవి ఉగాది పండుగ వంటలు ఆ రుచులన్నింటి సమ్మేళనంగా మన జీవితం ఉంటుందనే మనకు ఈ " ఉగాది " చెప్పకనే చెబుతున్న జీవిత నగ్నసత్యం.అటువంటి ఈ నూతన విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది మీ జీవితాలలో నూతన కాంతులు వెదజల్లాలని, ఈ విశ్వావసు నామ సంవత్సరము నవ వసంత శోభలతో అందాలు విరబూసిన ఆనంద నందన వనములా మందార మకరంద మాధుర్యాలను విరజిమ్ముతూఅనురాగ అను భూతులను అందించాలని మనసారా ఆకాంక్షిస్తూ విశ్రాంత ప్రధానో పాధ్యాయులు మునిగోటి శ్రీనివాస శర్మ తెలుగు ఉగాది పండుగ నవ్య శుభాకాంక్షలు తెలిపారు. ఉగాదిలో ' ఉగ ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది. అంటే సృష్టి ఆరంభమైన దినమే ఉగాది. యుగం అనగా 'ద్వయం' లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతి రూపంగా ఉగాదిగా రూపొందింది.ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభం అవుతుంది. తెలుగువారే కాకుండా మరాఠీలు కూడా ఈ రోజు 'గుడిపడ్వా'గా, తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతో, సిక్కులు 'వైశాఖీ'గా, బెంగాలీలు 'పోయ్ లా బైశాఖ్' గా జరుపుకుంటారు. ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి ఆనందానికి ప్రతీక,ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం,వేప పువ్వు చేదు బాధకలిగించే అనుభ వాలు, చింతపండు పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు, పచ్చి మామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు, కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు ఉగాది పచ్చడి అర్థం.

## సంపత్ నగర్ గ్రామం లో 43 జెండా ఆవిర్భవం దినోత్సవం

**కోనే చిన్న బాబు టిడిపి పార్టీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 29 సూర్య న్యూస్:** సంపత్ నగరం గ్రామం లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని కోనే చిన్న బాబు టిడిపి పార్టీ ప్రెసిడెంట్



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, పార్టీ నేతలు, కార్యకర్తలు, మరియు అభిమానులు భారీ సంఖ్యలో చేరుకొని పార్టీ కండువాలు వేసుకుని జెండాను ఆవిష్కరించారు.పార్టీ ప్రముఖ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొని, జెండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి, అందరితో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కోనే చిన్న బాబు టిడిపి పార్టీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ పార్టీ నేతలు, "తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం చేసిన సేవలు మరియు పార్టీ విజయాలు ప్రజల్లో మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి. మన పార్టీ ప్రగతిలోభాగస్వామ్యం కావడం ద్వారా తెలుగు ప్రజల అభ్యున్నతికి సహకారం అందించడమే ప్రధాన లక్ష్యం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# గరుడ సింహ వాహనంపై వాడపల్లి వెంకటేశ్వర స్వామి

### ఘనంగా వెంకటేశ్వర స్వామి అధ్యయనోత్సవములు...కొత్తగా నిర్మించిన భక్తుల దర్శన వీలుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి

### రానున్న రోజుల్లో ఏడు ప్రదక్షిణాలు భక్తులకు వీలుగా మరిన్ని చర్యలు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్

**ఆత్రేయపురం మార్చి 29 సూర్య న్యూస్ :**







గోవింద నామంతో వాడపల్లి వెంకన్న ఆలయం దద్దరిల్లింది. కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి ఏడు వారాల వెంకన్న వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం వేలాది భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఎండలు తీవ్రత ఉన్న భక్తులు మాత్రం వారి మొక్కిన మొక్కును తీర్చుకోవడానికి స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. గత శనివారం భక్తులకు భక్తులకు ఇబ్బందులు తలెత్తడంతో, ఆల్ ఎ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు, చల్లగా ఉండడానికి కూలర్లను, భక్తులకు మజ్జిగ, మంచినీరు, చంటి పిల్లలకు వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు, ఏర్పాటు చేశారు. అలాగే వెంకటేశ్వర స్వామి దర్శనం మరింత వీలుగా అయ్యేటట్టు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాలతో ఆలయ అధికారులు ఒక ప్లాన్ తయారుచేసి ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో ఆలయ పరిసరాలు ఏడు ప్రదక్షిణాలు చేసేటట్టుగా మరిన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర తెలిపారు. అలాగే ఘనంగా ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అధ్యయ నోత్సవములు ఆఖరి రోజు స్వామివారి వాహనములు గరుడ సింహ హంసవాహనములు, నమ్మాల్వార్ రామనుజులు వారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారిని పల్లకి సేవలో మడ వీధిలో తిప్పుతూ కేరళ డప్పుల వాయిద్యాలు, కోలాటం నృత్యాలు, దేవాని దేవతల వేషధారణలు నిర్వహిస్తూ, భక్తులకు వెంకటేశ్వర స్వామి దర్శనం కల్పించారు.

## రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఓ ప్రభంజనం

**టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**

**మదనపల్లి మార్చి 29 సూర్య న్యూస్ :** దేశ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఓ ప్రభంజనమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ అన్నారు. శనివారం టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిమ్మనపల్లి మండల కేంద్రం



మరియు ఎగువమాచిరెడ్డిగారి పల్లె లో పార్టీ జెండాను ఆవిష్కరించి అటహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆర్.జె. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో నియోజకవర్గ మంతా టిడిపి శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కున్నాయన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం పేరిట నందమూరి తారక రామారావు, సర్దార్ పాపారాయుడు సినిమా షూటింగ్ సమయంలో ఊటీలో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారన్నారు.1982 మార్చి 29న పార్టీ ఏర్పాటు చేసిన కేవలం 9 నెలల్లో అఖండ మెజార్టీతో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఢిల్లీలోని కాంగ్రెస్ కోటకు సంకేతాలు పంపిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ దేనన్నారు. అనంతరం ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎన్టీఆర్ పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు.సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఆయన అందించిన పాలన దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయ మన్నారు. ఎన్టీఆర్ అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తు న్నారన్నారు.అదేవిధంగా యువమంత్రి నారా లోకేష్ బాబు భవిష్యత్తులో టిడిపికి దిక్సూచిలాగా ముందుకు నడిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ,మాజీ అధ్యక్షులు రాజన్న, మాజీ జెడ్పిటిసి రెడ్డెప్ప రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు రామకృష్ణ, రత్నమయ్య,మాజీ సర్పంచులు రమణ, లక్ష్మన్న, జయన్న, రాచవేటివారిపల్లె సర్పంచ్ మధు,రెడ్డెన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, నందా,పతి ఓబుల్ రెడ్డి,బూత్ ఇంచార్జ్ శంకర, శ్రీనివాసులు, చంద్రారెడ్డి,నరసింహారెడ్డి,జనార్దన్ రెడ్డి,బాబు తవళం సర్పంచ్ రెడ్డప్ప,వేణు, ఉదయ్ కుమార్,పిల్లి రవి,మహేష్ రమణ, బాబు,భద్ర, శివకృష్ణ,గోపాల్ లు పాల్గొన్నారు

## ఎన్ ముని గోపాలకృష్ణకు డాక్టరేట్ ప్రధానం

**రాష్ట్ర జాతీయ స్థాయి విశిష్ట సేవలకు గుర్తింపు**

**అభినందనలు తెలిపిన సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**

**మదనపల్లి మార్చి 29 సూర్య న్యూస్ :** ఏ.పి. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. ముని గోపాల కృష్ణకు



డాక్ట రేట్ ప్రధానం చేశారు. హైదరాబాద్ లో బిర్లా ప్లానిటోరియం నందు ఆడిటోరియంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. సీనియర్ సిటిజన్స్ కు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఢిల్లీ యూనివర్సటి ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ డే స్ప్రింక్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు డాక్టరెట్ ప్రధానం చేయడం జరిగింది. ఎన్ మునిగోపాల కృష్ణ యం ఏ. (యస్ వి యూనివర్సిటీ ) బి యడ్ (మద్రాస్ యూనివర్సిటీ), పి. జి. డిప్లమ అడల్ట్ ఎడ్యుకేషన్ (యస్ వి యూనివర్సిటీ), డిప్లమా ఇన్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ( యస్ వి. యూనివర్సిటీ) రెగ్యులర్ గా చేశారు. వీరికి యస్ వి. యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగాను పురస్కారం అందుకోవడం జరిగింది. అంతే కాకుండా ఇది వరకే 5 జాతీయ అవార్డులు, 13 రాష్ట్ర అవార్డులు అందుకోవడం జరిగింది. కనువిప్పు, ఆవేదన అనే రెండు లఘు చిత్రాలను వారి సతీమణి ధనలక్ష్మి నిర్మాతగా తీయడం జరిగింది. తద్వారా రాష్ట్ర మరియు దేశవ్యాప్తంగా వయో వృద్ధులకు ఒక గొప్ప సందేశాన్ని అందించారు. ఉపాధ్యాయుడిగా కూడా విశిష్ట సేవలు అందించి బెస్ట్ టీచర్ అవార్డుతో పాటు ప్రశంసలు పొందారు. సీనియర్ సిటిజెన్ గా ఎపి స్టేట్ గర్నమెంట్ బెస్ట్ సీనియర్ సిటిజెన్ అవార్డు, డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డు, జాతీయ నంది పుర స్కారం, జాతీయ శ్రీకృష్ణదేవరాయల అవార్డు ల ఇది వరకే అందుకొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ చంద్రరావు, మోతుకూరి వెంకటేశ్వర రావు, పరమేశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ తో పాటు మదనపల్లె పట్టణంలో సీనియర్ సిటిజన్స్ తో పాటు పలువురు ప్రముఖులు మునిగోపాలకృష్ణ డాక్టరేట్ అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# రాజానగరం ఆదికవి నన్నయలో ఘనంగా ఉగాది పురస్కారాలు

### పూర్వ ఉపకులపతి జార్జ్ విక్టర్ కు ఉగాది పురస్కారం ప్రదానం

**తూర్పుగోదావరి/ రాజానగరం మార్చి 29 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఉగాది పురస్కార వేడుకలు మరియు ఆదర్శ విశ్వవిద్యాలయం – నూతన విద్యా విధానం అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ, నన్నయ విశ్వవిద్యాలయ పూర్వ వీసీ ఆచార్య పి. జార్జ్ విక్టర్ హాజరై నన్నయ విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులందరికీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని బొమ్మరిల్లు లాగా తీర్చిదిద్దిన మహొన్నత వ్యక్తి, రూపశిల్పి, కృషీవలుడు ఆచార్య పసలపూడి జార్జ్ విక్టర్ అని కొనియాడారు. ప్రొఫెసర్ జార్జ్ విక్టర్ వైస్ ఛాన్సలర్ గా కాకుండా సైట్ ఇంజనీర్ గా వర్క్ చేశారు చెప్పారు. వారు నాటిన మొక్కలు నేడు చెట్లుగా విశ్వవిద్యాలయ కుటుంబానికి నీడను ఇస్తున్నాయని అభినందించారు. తాను ఫిబ్రవరి 20వ తేదీన బాధ్యతలు తీసుకున్నానని, నాటి నుండి విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని అన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల యోగ క్షేమాలు చూడాలనే ఉద్దేశంతో ప్రతికూల పరిస్థితులు ఉన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లాడ్జి లోనే ఉంటున్నానని అన్నారు. విశ్వవిద్యాలయంలో ఆయా విభాగాల్లో చక్కని పనితీరు కనపరచిన సిబ్బందికి ఉగాది పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు.విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య జార్జ్ విక్టర్ మాట్లాడుతూ జర్మన్ తత్వవేత్త హెగెల్ చెప్పినట్టు



ప్రపంచాన్ని వివేకమే నడిపిస్తుందని అన్నారు. ఆత్మ, పరమాత్మ, వివేకం పేరు ఏదైన మంచిని చేస్తూ ముందుకు సాగితే మంచే జరుగుతుందని చెప్పారు. విద్యాపరమైన, ఆదర్శవంతమైన దృక్పథం ఉన్న ప్రసన్నశ్రీ ఆదికవి నన్నయ విశ్వవిదాలయానికి వీసీ గా సేవలందించడం హర్షనీయమన్నారు. ఆదర్శ విశ్వవిద్యాలయం – నూతన విద్యా విధానం పై ఆయన అనేక విషయాలను ప్రస్తావించారు. నూతన విద్యా విధానంలో భారతీయ సాంస్కృతిని ప్రతిబింబించే అంశాలను జోడించాలని, అలాగే గ్లోబల్ విజ్ఞానాన్ని మన విద్యార్థులకు అందించాలని తెలియజేశారు. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానంతో పాటు మానవ విలువలు గల హ్యూమానిటీస్ పాఠ్యాంశాలు విద్యార్థులు ఆప్షన్స్ గా ఎంచుకోవాలన్నారు. 1980 జనవరి 22 టీచర్ వృత్తిని చేపట్టానని నేటి వరకు నిజాయితీగానే బ్రతికానని, టీచర్ ఉద్యోగం చేస్తున్నవారికి డబ్బు ప్రధానం కాకూడదన్నారు. టీచర్లు పాఠాలు చెప్పడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని హితవు పలికారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో చెట్లు బెనారస్ యూనివర్సిటీ మోడల్ ఆధారంగానాటామని, విశ్వవిద్యాలయంలో ప్రతి నిర్మాణం వెనుక చక్కని నేపథ్యాం ఉందని గుర్తుచేశారు. ఆంధ్ర యూనివర్సిటీ రెసిడెన్షియల్ యూనివర్సిటీ సర్వేపల్లి రాధాకృష్ణన్, సి.ఆర్.రెడ్డి వంటి మహనీయులు వైస్ ఛాన్సలర్స్ గా సేవలందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన ఆలోచన విధానాలు మారాలని అన్నారు. యూనివర్సిటీలో ఫారన్ లాంగ్వేజ్ లపై డిప్లొమా కోర్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.తర్వాత విశ్వవిద్యాలయం తరపున ఆచార్య జార్జ్ విక్టర్, శిరోమణి దంపతులను శాలువాలతో సన్మానించి ఉగాది పురస్కార సన్మాన పత్ర జ్ఞాపికను అందజేసి అభినందించారు. అలాగే విశ్వవిద్యాలయంలో చక్కని పనితీరు కనపరచిన నాన్ టీచింగ్ సిబ్బందికి పురస్కారాలు అందించారు. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల నుండి వి.జి.ఆర్.శేఖర్, పి.ఎ. రవి కిరణ్, కె. శివ రంజని, షెక్ బాబ్జీ, పి ప్రేమ్‌చంద్, కె. దేవలాల్, ఎం.సిహెచ్. దుర్గారావు, పి. గోవింద రాజులు, పి. సోమ రాజు, ఎస్. దుర్గా ప్రసాద్, బి. రాఘవులు, పి. శ్రీను, ఎస్. నాగేశ్వరరావు, యు.శ్రీను బాబు, ఎ. కిరణ్ కుమార్, పి. వీర లక్ష్మి, వై. దుర్గా ప్రసాద్, బి. నరసింహ మూర్తి, ఎండి మల్లిక, షేక్ బేబీ, పి.రాజీవ్, జి. సూర్య కుమారి, కరీం తదితరులను సన్మానించి పురస్కార జ్ఞాపికలను అందించారు.